ప్రజాభూమి
గురువారం, ఏప్రిల్ 16, 2026


# సంపాదకీయం

## చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేడ్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేడ్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మంది మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు.

కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది.

మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది.

మహిళలు అభివృద్ధి సాధించినప్పడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్ధంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.



## జనగణన ప్రక్రియలో భాగస్వాములు కండి

అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపోందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగనుందని మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ మొదలవుతుందన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇండ్ల గణన( హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. మొత్తం ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# సమాచార శాఖలో దొంగలు పడ్డారా..

మొదటి పేజీ తరువాయి

**అక్రిడేషన్ కార్డు పొందాలంటే గుర్తింపు పొందిన వార్తా సంస్థలో పని చేయడం.** అనుభవం మరియు ప్రచురించిన కథనాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. వీటన్నింటిని పరిశీలన చేయడానికి ఒక అధికారిక వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని జీతాల రూపంలో ఇచ్చి ఒక నిర్దిష్టమైన విధి విధానాలతో నడిపే విదంగా రూపొందించినది. అయితే ఈ వ్యవస్థలో ఉన్న కొంతమంది అధికారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆశయాన్ని,నిబంధనలను తుంగలో తొక్కి కాసుల కోసం కక్కుర్తి పడి చేస్తున్న పనికిమాలిన పనులను చూసి సమాచార శాఖలో దొంగలు పడ్డారా...లేక దొంగలే సమాచార శాఖలో ఉన్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కారణం ఈ రాష్ట్రంలో ఎక్కడా లేని అవినీతి అడ్డగోలు తనం కేవలం ప్రస్తుత రాష్ట్ర స్థాయి అడిషనల్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలను గత ప్రభత్వ హయాంలో అడ్డగోలు విధానం మత పరమైన సంబంధాలను అడ్డుపెట్టుకొని హోదా అనుభవిస్తున్న మేడం స్వర్ణలత రీజినల్ జాయింట్ డైరెక్టర్ గా ఉన్న ఎన్టీఆర్ జిల్లాలో అక్రిడేషన్ లలో జరిగిన అవకతవకలు, అన్యాయం, అసంబద్ధ విధానాలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రం మొత్తం ఒకదారి అయితే స్వర్ణలత ఆమె అనుయాయులది ఇంకొక దారి అన్న తీరు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు తరువాత జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని అర్హులైన వారికి అన్యాయం జరగకుండా నిష్పక్షపాతంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో రూపకల్పన చేసి జీవో నెంబర్ 84 ద్వారా విధివిధానాలను రూపొందించడం జరిగింది. అయితే ఆ జీవో అనేది సక్రమార్కుల కు తప్ప అక్రమార్కుల జేబులో ఉంచుకునెందుకే అన్న రకంగా తయారు చేశారు కొద్ది రోజుల్లో దుస్సాలువ కప్పుకొని పదవి విరమణ చెందే ఆ పెద్ద అధికారిణి స్వర్ణలత ఆమె అడుగు జాడల్లో నడిచే ఆమె పరిధిలో ఉండే ఆమె కింది స్థాయి జుల్లా అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 84 ప్రకారం ఏదయినా దిన పత్రిక పీఆర్ జిఐ నుండి సర్టిఫికెట్ పొందిన వెంటనే ఆ పత్రికా సంపాదకుడికి లేదా ఆ సంపాదకుడు సిఫార్సు చేసిన ఒకరికి ఒక అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని ఉంది. ఆ పత్రికా అనుమతులు పొంది ఆరు నెలలు దాటితే పిఆర్ జిఐ లో రిజిస్ట్రర్ కాబడిన సీఏ ద్వారా పత్రికా ప్రచురణలు అమ్మకాలు ఇతర విషయాలపై సర్టిఫికెట్ పొందితే ప్రభుత్వం నుండి ఏంప్యానల్ మెంట్ అయితే సర్క్యులేషన్ ఆధారంగా ఆ పత్రికా చిన్న, మధ్య తరహా నా లేక పెద్ద సర్క్యులేషన్ కలిగిన పత్రిక నా అని విచారణ చేసి పరిశీలించి అర్హత ప్రామాణికంగా అక్రిడేషన్ కార్డులు మంజూరు అనేది చేయాలని నిబంధన ఉంది. ఒక పత్రికా సంపాదకుడు తన పత్రికలో పనిచేసే జర్నలిస్టుల వివరాలు ఆన్లైన్ లో పొందుపరిస్తే ఆ వివరాలు జిల్లా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్ పరిశీలించి జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే అక్రిడేషన్ కమిటీ ముందు ఉంచితే ఆ కమిటీ సభ్యుల సిఫార్సు తరువాత జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ వాటిని ఆమోదించి అర్హులైన వారికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుంది. అయితే ఇక్కడ సమాచార శాఖ అధికారులు తమ చేతివాటం ప్రదర్శన చాలా బాగుందని చెప్పాలి. అసలు ఈ రాష్ట్రంలో ఎంతో మంది పత్రికా సంపాదకుల రక్త మాంసాన్ని పీల్చుక తినేందుకు అండగా నిలిచిన ఏంప్యానల్ మెంట్ విధానానికి అడ్డుకట్ట వేసే మేడం స్వర్ణలత పర్యవేక్షణలో ఉన్న ఏంప్యానల్ మెంట్ వ్యవస్థలో కేవలం చిన్న ,పెద్ద తరహా సర్క్యులేషన్ కలిగి ఉన్నట్లు మాత్రమే ఉన్నాయి. కానీ ఆమె అధికార దుర్వినియోగం, ఆమె అండదండలతో అడ్డదిడ్డంగా అనాదిగా వ్యవహరిస్తున్న ఆమె పరిధిలో ఉన్న ఎన్టీఆర్ జిల్లాలో మీడియం అనే సర్క్యులేషన్ ను సృష్టించి అక్రిడేషన్ కార్డులను అందజేసిన వైనం చూస్తుంటే ఈ ప్రభుత్వ జీవోలు ఈ అవినీతి తిమింగలాల ముందు చిత్తుకాగితాల్లాగా తయారు అయ్యాయి కదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

లేని మీడియం ను సృష్టి కర్తలుగా బహుశా ఈ నవ్యాంధ్రప్రదేశ్ లోనే ఎన్టీఆర్ జిల్లా ఆర్జేడీ ఆ కార్యాలయ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ మాత్రమే చరిత్ర పుటల్లోకి ఎక్కబడి చిరస్థాయిగా నిలిచిపోతుందేమో అన్న ధర్మ సందేహం కలుగుతోంది. ఇక ఈ రకమైన సంఘటనలు చూసి ఆ శాఖకు రాష్ట్ర స్థాయి అధికారిగా ఉన్న ఐఏ ఎస్ లు వీరి అవినీతి ముందు వారు చదువు, మేధస్సు,అధికారం అంతా అభాసుపాలు కాక తప్పదా అన్న మీమాంసకు పాత్రికేయ లోకం వస్తుందన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి.

ఇంకొక అచ్చర్యకర విషయం ఏమిటంటే ఇదే రాష్ట్రంలో అనంతపురం జిల్లా లో అక్రిడేషన్ కమిటీ ముందు తిరస్కరనకు గురైన ఒక పత్రిక ఎన్టీఆర్ జిల్లా లో ఎడిషన్ లేకపోయినా పత్రికా హాజరు లేక పోయినా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత ఈ జిల్లా సమాచార శాఖలో ఉన్న అవినీతి అనకొండలకే చెల్లుబాటు అయ్యిందనేది జగమెరిగిన సత్యం. ఇంకొక అడుగు ముందుకు వేసి ఆలోచన చేస్తే సంభ్రమాచ్చర్యం గొలిపే విషయాలు ఒక్కోటిగా వెలిగుచూస్తున్నాయి ఓ ఇద్దరు పబ్లిషర్స్ ఎన్టీఆర్ జిల్లా సమాచార శాఖలో కీలక భాగస్వామ్యం గా ఉండి ఎవరు కార్యలయానికి వస్తున్నారు..ఏమిటీ ఎక్కడ ఎందుకు ఎలా అనే రంధ్రాన్వేషన చేస్తూ రహస్య గూఢచర్యం చేస్తూ ఉండటంతో అదే కార్యాలయంలో ఆ పబ్లిషర్ లలో ఒకరికి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారనే ఆరోపణలు లేక పోలేదు. ఈ అవినీతి బాగోతాల వెనుక అటు కులసంఘం ఇటు జర్నలిస్టుల సంఘం పేరుతో వ్యవస్థలను బ్యాలెన్స్ చేస్తూ అటు స్వర్ణలత ను ఇటు ఆమె కింది స్థాయి అవినీతి అధికారులను అప్పుడప్పుడు తప్పుడు పనులకు కూడా సన్మామానాలు చేసే ఒక ప్రత్యేక వర్గం కూడా ఈ రాష్ట్రంలో ప్రముఖంగా ఉంటూ ముక్యంగా ఎన్టీఆర్ జిల్లా కీ రోల్ పోషిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఇక ఇలాంటి అవినీతి అనకొండల మధ్య జర్నలిజం మీద మక్కువతో ఉన్న నిజమైన జర్నలిస్ట్ లు వీరి అవినీతి చేష్టలకు నిజాయితీ అన్నది మోకరిల్లంప జేసీ మౌనమై ఉండక తప్పదన్న ధోరణిని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి అవినీతి తప్పుడు అధికారులను కూటమి ప్రభుత్వం కూడా కట్టడి చేయలేదన్న దుస్థితికి చాలామంది జర్నలిస్టులు వచ్చారన్నది యాదార్థం. కారణం ఆమె మతం ముసుగులో మోసం చేస్తున్న పట్టించుకోకుండా ఉండటం ఈ జిల్లాలో బలమైన సామజిక వర్గం తాలూకు కావడంతో ఉద్యోగం మొదలు పదవి విరమణ వరకు ఒకే చోట పనిచేసిన ఘనత ఎన్టీఆర్ జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో పనిచేసే ఆమె అండ దండ తో దండుకుని పప్పు బెల్లం లాగా అనర్హులకు పంచిపెట్టేవారికే దక్కుతుందని చెప్పాల్సి రావడం ఈ జర్నలిజం చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాలి.

## 'నారీ శక్తి' ప్రతి రంగంలోనూ

# అద్భుతాలు సృష్టిస్తోంది

ఫిడే ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ ఛాంపియన్‌షిప్ బరిలో నిలిచిన తొలి భారతీయ మహిళగా వైశాలి నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లోనే కాకుండా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పాలన, రీతూ కరిధాల్ శాస్త్ర సాంకేతికత, పివి.సింధు, మీరాబాయి చాను, నిఖత్ జరీన్ వంటి వారు ఒలింపిక్ వేదికలపై భారత్ గర్వపడేలా చేస్తున్నారని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఈ సాధికారత వెనుక రాజ్యాంగ నిర్మాతలు దక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్ ముఖ్ వంటి మహనీయుల కృషి ఉందని పవన్ గుర్తుచేశారు. వారి పునాదుల వల్లే నేడు మహిళలకు సమానత్వం, గౌరవం లభిస్తున్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితో



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నారీ శక్తి వందన్ అధినియం-2026' బిల్లు.. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారి భాగస్వామ్యాన్ని సుస్థిరం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ 2019 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, మహిళా సాధికారత తమకు కేవలం నినాదం కాదని, ఒక నిబద్ధత అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుందనే సిద్ధాంతాన్ని తాను బలంగా నమ్ముతానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం అనేది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదని, వారికి దక్కాల్సిన గౌరవాన్ని తిరిగి ఇవ్వడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బలమైన మహిళలతో బలమైన కుటుంబాలు, తద్వారా పటిష్టమైన దేశం నిర్మితమవుతుందని పవన్ అన్నారు. ఇకపై నారీ శక్తి అనేది కేవలం ఒక నినాదంగా కాకుండా, భారత నాగరికతకే ఒక బలమైన శక్తిగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

- లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకరాం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రావైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ-అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

### మహిళా బిల్లుపై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ అక్కసు

న్యూఢిల్లీ, పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.



## డీలిమిటేషన్‌పై ప్రధాని భరోసా

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని, పార్లమెంట్‌లో రాష్ట్రాల సీట్ల నిష్పత్తిలో మార్పు ఉండబోదని ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన హామీపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని చేసిన ఈ ప్రకటన దక్షిణాది రాష్ట్రాలకు పెద్ద ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలు, సీట్ల విభజన వల్ల తమ ప్రాధాన్యత తగ్గుతుందని ఆందోళన చెందుతున్న తరుణంలో ప్రధాని ఇచ్చిన హామీ ఎంతో కీలకమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి ఉందనడానికి ప్రధాని మాటలే నిదర్శనమని కొనియాడారు. ఏ రాష్ట్రం కూడా నష్టపోకుండా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నదే కూటమి ఉద్దేశమని స్పష్టం చేశారు. "ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు.. ఇది ఎన్డీయే గ్యారెంటీ" అంటూ లోకేశ్ ఎక్స్ వేదికగా ధీమా వ్యక్తం చేశారు. సమానత్వమే కూటమి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి



ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

## అభ్యుదయ సాగుతోనే రైతులకు మేలు

**మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని**

**ఘంటసాల కేవీకేకు బయలుదేరిన రైతుల 'ఎక్స్‌పోజర్ విజిట్'జెండా ఊపి యాత్రను ప్రారంభించిన చైర్మన్.. పాల్గొన్న ఏడీఏ రమాదేవి**





మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా):

వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను రైతులు అందిపుచ్చుకున్నప్పుడే సాగు లాభ సాటిగా మారుతుందని మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని అన్నారు. గురువారం నాడు మచిలీపట్నం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని పెడన, గూడూరు, మచిలీపట్నం మండలాల రైతుల కు ఏర్పాటు చేసిన 'ఎక్స్‌పోజర్ విజిట్' (క్షేత్ర స్థాయి పరిశీలన యాత్ర)ను ఆయన జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంఈ సందర్భంగా కుంచే నాని మాట్లాడుతూ, అభ్యు దయ రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. రైతులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, శాస్త్రవేత్తల సూచనల మేరకు ఆధునిక మెళకువలు పాటించాలని కోరారు. ముఖ్యంగాపెట్టుబడి తగ్గాలి – ఆదాయం పెరగాలి: తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే మార్గాలను రైతులు అన్వేషించాలి. విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసా రం దెబ్బతింటుందని, వాటి వినియోగం తగ్గించాలని సూచించారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (KVK), వ్యవసాయ పరిశోధనా స్థానాల్లోని శాస్త్రవేత్తలతో చర్చించి, సాగులో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవాలని రైతులకు దిశానిర్దేశం చేశారు.మచిలీపట్నం ఏడీఏ (వ్యవసాయ సహాయ సంచాలకులు) రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మూడు మండలాల వ్యవ సా య అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. మినీ బస్సులో బయలుదేరిన ఈ రైతు బృం దం ఘంటసాలలోని పరిశోధనా క్షేత్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న నూతన ప్రయోగాలను స్వయంగా పరిశీలించనున్నారు.రైతులందరినీ ఉత్సాహపరుస్తూ, ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించిన కుంచే నాని చొరవపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏ బిడ్డా అనాథ కాకూడదు.. దత్తత ఇచ్చే సంకల్పం గొప్పది

**కలెక్టర్ డీకే బాలాజీ శిశుగృహంలో ఆశ్రయం పొందిన బిడ్డను దత్తత ఇచ్చిన కలెక్టర్**

**దత్తత తీసుకున్న దంపతులను అభినం దించిన అధికారులు**



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో)

సమాజంలో ఏ బిడ్డ కూడా అనాథగా మిగిలిపోకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా కలె క్టర్ డీకే బాలాజీ అన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలను అక్కున చేర్చుకునేందుకు ముందుకు వస్తున్న దంపతులు ఎందరికో ఆదర్శనీయులని ఆయన కొనియాడారు. గురువారం మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో దత్తత ప్రక్రియను పూర్తి చేసిన ఒక బిడ్డను దంపతులకు అందజేశారు.CARA పోర్టల్ ద్వారా పారదర్శకంగా దత్తతఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ:చట్టబద్ధమైన ప్రక్రియ: కేంద్ర ప్రభుత్వపు CARA (Central Adoption Resource Authority) పోర్టల్‌లో దత్తత కోసం ముందుగా నమోదు చేసుకున్న దంపతులకు, నిబంధనల ప్రకారం శిశుగృహలో ఆశ్రయం పొందుతున్న ఒక బిడ్డను అప్పగించినట్లు తెలిపారు.పిల్లలు లేని బాధను మరచి, ఒక బిడ్డకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని దంపతులను ఉద్దేశించి అన్నారు.జిల్లాలో అనాథ పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఐసిడిఎస్ మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా నిరంతరం నిఘా ఉంచుతున్నామని ఆయన పేర్కొన్నారు. దత్తత ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ఎం.ఎన్. రాణి, ఈ.ఓ విజయలక్ష్మి, డీసీపీఓ కిషోర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ వివాదంలో అగ్ర కుల పెత్తనం తగదు

**దోవా గోవర్ధన్ డిమాండ్**



అవనిగడ్డ / కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

-దళిత హిదువులను క్రైస్తవు లంటూ వేదిస్తున్న అగ్రకుల హిం దు వుల పైశాచికం అరికట్టాలని అధికారులకు విన్నపం.-హిం దూ దళితులను క్రైస్తవులు అం టూ వేదించడం సిగ్గు చేటని మండిపాటు.-కోడూరు మండలం కుమ్మరిపాలెంలో చోటు చేసుకున్న ధ్వజస్తంభ ఏర్పాటు వింత వివాదం పై కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ మండిపడ్డారు.వివరాల్లోకి వెళితే కోడూరు మండలం కొమ్మరిపాలెం పడమట మాలపల్లెలో చిన్న లంకమ్మ ఆలయం ఒకటి ఉండేదని నూతన ఎస్సీ కాలనీ ఏర్పడక ముందు ఆ గుడి ఎటువంటి గుర్తింపుకు నోచుకోకుండా ఉండేదని అన్నా రు, ఆ ప్రాంతంలోని ఓసి బిసి ఎస్సి ప్రజలు అప్పట్లో గుడి చుట్టూ ప్రాంతాన్ని బహిర్భూమికి వినియో గించేవారని, పంచా యతీ వారు కూడా ఆ గుడిని ఆనుకుని 4 మరుగుదొడ్లు నిర్మించిన విషయం గ్రామస్తులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు గోవర్ధన్ తెలిపారు.సుమారు 40 ఏళ్ళ క్రితం ప్రభుత్వం వారు ఆ ఖాళీ ప్రదేశంలో నివేశన స్థలాలు మంజూరు చేసి నివాసాలు కట్టించడంతో అక్కడి ఎస్సీ కాలనీ వాసులు ఆ బహిర్భూమి ప్రాంతాన్ని కొద్ది కొద్దిగా అభివృద్ధి చేసుకోవడంతో.. అప్పుడు ఆ లంకమ్మ గుడిని స్థానిక ఓసి బీసీ కుల స్తులందరూ కలిసి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు,ఈ క్రమంలో గుడిపై నూతనంగా శిఖ రాన్ని ఏర్పాటు చేసారని దాని నిడపడిన ఒక కుటుంబ పెద్ద పక్షవాతంతో అనారోగ్యం పాలవగా. విగ్ర హ ప్రతిష్టకు దిష్టి తీసిన జీవాలను తిన్న ఇంకో కుటుంబ పెద్ద వెంటనే అనారోగ్యం పాలై మృత్యువాత పడటంతో స్థానికుల్లో ఆ భయాందోళన నెలకొని ఉందన్నారు.ఇది ఇలా ఉండగా గత కొద్దిరోజులుగా దేవాలయం ముందు నూతనంగా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయాలని చేస్తున్న ప్రయ త్నాలు తెలుసుకున్న ఎస్సీ కాలనీ వారు ఒక సిద్ధాంతిని సంప్ర దించగా వారు ధ్వజస్తంభం ఏర్పాటు చేసిన గుడికి ఓ పూజారి ఉండాలని నిత్య దీపం పెట్టి నైవేద్యం సమర్పించాలని లేనిపక్షంలో ఆ ధ్వజస్తంభం నీడ పరినవారు దాని చూపు మేర ఉన్న నివాసాల వారు వివిధ రకాలుగా సమస్యలు పాలవుతారని చెప్పడంతో స్థానిక ఎస్సీ కాలనీ వాసులు భయపడుతూ కేవలం ధ్వజ స్తంభాన్ని మాత్రమే ఏర్పాటు చేయవద్దని లంకమ్మ గుడిలో తమకూ హక్కు కల్పించాలని కోరుతునట్లు తెలిపారు.దీనికి అడ్డు వస్తున్నారన్న భావనతో స్థానిక ఓసి కులస్తులు గ్రామంలో 90% హిందువులన్న ఎస్సి గ్రామాన్ని క్రైస్తవులుగా ముద్ర వేసి సమాజంలో మత ద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తూ అధికారులను ఆ విధంగా మభ్యపెడుతున్నారని అన్నారు.

దళిత కాలనీలో చాలా పురాతన రామాలయం, అంక్కమ్మ దేవర గుడి కూడా ఉన్నాయని అవి దళితులే పోషించుకుంటూ రాముల వారి కళ్యాణం, అంక్కమ్మ జతరలు నిర్వహిస్తూ పూర్తి హిందువులుగా వారు జీవిస్తూ.. లంకమ్మవారి ద్వజ స్తంభాన్ని ఎలా వ్యతిరేకిస్తారని అన్నారు. ఓసి కులస్థులు పంతం కోసం దళిత హిందూవులను క్రైస్తవులుగా అపవాదు వేస్తూ ఆవేదన గురిచేయడం అట్రాసిటీ పరిధిలోకి వస్తుందని అన్నారు.ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో కుమ్మ రిపాలెం పడమట మాలపల్లె గ్రామ స్తులకు తమ జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో అండ దండలు అందిస్తూ వారికి ఏ విధమైన సమ స్య రాకుండా న్యాయపరమైన పోరా టం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు తండు అంకినీడు, కంచర్ల వడ్డీ కాసులు, పుట్టి లంక వెంకటేశ్వ రరావు, నీలా వడ్డీ కాసులు, గుమ్మడి చంద్రయ్య, గ్రామంలోని మహిళలు యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంత్రాలయం రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి



### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్తున్న భక్తులు ప్రమాదానికి గురై మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. శ్రీ రాఘవేం ద్రస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలన్న ఆశతో బయలుదేరిన ఆ భక్తుల ప్రయాణం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం గుండెలను పిండేస్తోందన్నారు.స్వామి సన్నిధికి చేరకముందే అనంత లోకాలకు వెళ్లడం, ఆ కుటుంబాల్లో నింపిన శోకం వర్ణనాతీతమన్నారు.భక్తితో సాగిన వారి జీవితాల్లో ఈ ప్రమాదం తీరని చీకట్లను నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యిన భక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. . ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సదు పాయాలు అందించాలని సంబంధిత అధికారులను మరియు జిల్లా యంత్రాంగాన్ని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## కార్పొరేట్‌ను దాటేసి.. సర్కారీ 'లేడీ' విజయ కేతనం

**ఇంటర్ ఫలితాల్లో లేడీ యాంప్తిల్ విద్యార్థినుల ప్రభంజనం**

**జిల్లా స్థాయి ర్యాంకులతో చరిత్ర సృష్టించిన మచిలీపట్నం కీర్తి కిరీటం**



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో):

ప్రభుత్వ విద్యార్థులు తలచుకుంటే ఆకాశమే హద్దు అని మచిలీపట్నం లోని ప్రభుత్వ లేడీ యాం ప్తిల్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు నిరూపించారు. తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థినులు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటైన జవాబిచ్చారు. ఈ అపూర్వ విజయాన్ని పురస్కరించుకుని గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు.విద్యా సంస్కరణలకు నిదర్శనం లంకిశెట్టి బాలాజీకళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మచిలీపట్నం బార్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షులు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా సంస్కరణలకు ఈ ఫలితాలే నిదర్శనం. పేద విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ కళాశాల రోల్ మోడల్‌గా నిలిచింది."విజేతలకు ఘన సన్మానంజిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించడంతో పాటు, 95% కంటే ఎక్కువ మార్కులు సాధించిన 30 మంది విద్యార్థి నులను లంకిశెట్టి బాలాజీ మరియు మచిలీపట్నం సిటీ కేబుల్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి శాలువాలతో ఘనంగా సన్మానించారు.కళాశాల ప్రత్యేకతలు – ఒక చూపులోఅత్యుత్తమ ఫలితాలు జిల్లాలోనే ఏకైక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలగా రికార్డు.ప్రభుత్వ ప్రోత్సాహం అతి తక్కువ ఫీజుతో పాటు ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజన సదుపాయం. అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవే క్షణలో ప్రణాళికాబద్ధమైన బోధన.వారసత్వంగా సేవా కార్యక్రమాలుసిటీ కేబుల్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా తన తండ్రి కొల్లు శ్రీనివాస్ కళాశాల అభివృద్ధికి, విద్యార్థినుల సంక్షేమానికి అందిస్తున్న తోడ్పాటును గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు, అధ్యాపకులు హిరణ్మయి, సురేష్ మరియు విద్యార్థినుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పైలాన్ పార్క్ పనుల్లో వేగం పెంచండి : మంత్రి కొల్లు రవీంద్ర

**19వ డివిజన్‌లో అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన**

**ప్రజలకు త్వరగా అందుబాటు లోకి తీసుకురావాలని అధికారు లకు ఆదేశం**





మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో):

బందరు నగర సుందరీకరణలో భాగంగా 19వ డివిజన్‌లోని పైలాన్ పార్క్ అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పార్కులో జరుగుతున్న పనుల తీరును స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, పనుల్లో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన అభివృద్ధికి ప్రాధాన్యం ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మచిలీపట్నం నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు పైలాన్ పార్క్ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టినట్లు తెలిపారు.నిర్ణీత గడువులోగా పూర్తి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పార్కు సుందరీకరణ, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడకూడదని మున్సిపల్ మరియు ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.నగర సుందరీకరణే లక్ష్యంప్రజలకు మెరుగైన వినోద వేదికలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పైలాన్ పార్క్ అందుబాటులోకి వస్తే 19వ డివిజన్‌తో పాటు నగరవాసులకు ఒక చక్కని పర్యాటక ప్రాంతం లభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులతో పాటు స్థానిక నాయకులు, సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## ముంపు ముప్పు ఉండకూడదు.. పనులు త్వరగా పూర్తి చేయాలి

రూ. 20 లక్షలతో కల్వర్టుల నిర్మాణం మంత్రి కొల్లు రవీంద్ర

డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీ లించిన మంత్రి



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో)

రానున్న వర్షాకాలంలో మచిలీపట్నం ప్రజలకు నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. నగరంలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు సులభంగా వెళ్లేలా రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను ఆయన గురు వారం స్వయంగా పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పనులుపనుల నాణ్యతను పరిశీలించిన అనంతరం మంత్రి అధికారులతో మాట్లాడారు. నీటి నిల్వకు చెక్ గతంలో వర్షాల వల్ల ప్రజలు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా నీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా పనులు సాగుతున్నాయని తెలిపారు. కొనసా గుతున్న కల్వర్టు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసినా నగరం ముంపునకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యమే మా ప్రాధాన్యతనగర అభివృద్ధిలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జంట మరణాల సంఘటన కలచివేసింది : ఉప్పాల రాము

ప్రజాభూమి పెడన

గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామ శివారులో నిన్న మధ్యాహ్నం సంభవించిన జంట మరణాల సంఘటన నన్ను ఎంతగానో కలచివేసిందని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము అన్నారు. మరణంలోనూ వీడని వీరి బంధం అన్యోన్య దాంపత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురి భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రజాభూమి వార్షికోత్సవ డైరీ ఆవిష్కరణ

నిజాయితీ గల జర్నలిజానికి నిలువుటద్దం 'ప్రజా భూమి': జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు

అక్రమాలపై పోరాటంలో పత్రిక పాత్ర అభినందనీయం.. ఎస్పీ ప్రశంసలు



మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా ):

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంలోనూ, ప్రజా సమస్యల పరి ష్కా రం లోనూ ప్రజాభూమి పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని కృష్ణా జిల్లా పోలీస్ సూప రింటెండెంట్ (ఎస్పీ) విద్యాసాగర్ నాయుడు కొనియాడారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా భూమి వార్షికోత్సవ ప్రత్యేక డైరీని ఆయన ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. వార్తలను ప్రచురించడంలో 'ప్రజా భూమి' నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న అక్రమాలపై, సామాన్యులను ఇబ్బంది పెట్టే అంశాలపై ప్రజా భూమి పత్రిక సాగిస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగిస్తూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.సమాజంలో జరుగుతున్న వాస్తవాలను, సామాన్యుల సమస్యలను నిష్పక్షపాతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురా వడంలో ప్రజాభూమి పత్రిక పోషిస్తున్న పాత్ర అభినందనీయం. ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం



నాలుగో స్తంభం వంటిది. ఆ బాధ్యతను ప్రజాభూమి పత్రిక చక్కగా నెరవేరుస్తోంది అని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రజా భూమి కృష్ణాజిల్లా బ్యూరో చీఫ్ అనంత సురేష్, పెడన నియోజ కవర్గ విలేకరి లింగం నరసింహస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్రిక ఆశయాలను, భవిష్యత్తు ప్రణాళికలను ఎస్పీ కి వివరించారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి సత్యనారాయణ పత్రికా సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు 'ప్రజా భూమి' వార్షిక డైరీ అందజేత





మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా )

కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ మరియు జాయింట్ కలెక్టర్ నవీన్ ని 'ప్రజా భూమి' కృష్ణాజిల్లా బ్యూరో అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాల యంలో వారిని కలిసి, ప్రజా భూమి వార్షికోత్సవ ప్రత్యేక డైరీని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో 'ప్రజా భూమి' పత్రిక తనదైన ముద్ర వేస్తోందని అభినందించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు కూడా డైరీని అందజేయగా, వారు పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## పెద్ది రమేష్ సేవలు అభినంద నీయం



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

శ్రీ మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ సేవలు అనితరసాధ్యమని పలువురు పోలీసు అధికా రులు కొనియాడారు. వేసవిలో ప్రతిఏడాది విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 30 నుండి 40 చోట్ల రమేష్ చాలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆయనకే సాధ్యమైన పనని వారు పెద్ది రమేష్ సేవలు మెచ్చు కొన్నారు. గురువారం సామా రం గం చౌక్ లో పెద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాలివేంద్రాన్ని వెస్ట్ జోన్ శాంతి భద్రతల విభాగం ఏ సి పి దుర్గారావు లాంఛనంగా ప్రారం భిం చారు. అలాగే వె స్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు రథం సెంటర్ లో పెద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాలివేంద్రాన్ని ప్రారంభించారు.అలాగే కొత్తపేట పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మరో చాలివేంద్రాన్ని కొత్తపేట సి ఐ సిహెచ్ చిన కొండలరావు ప్రారంభించారు. ఐతే ఈ మూడు చోట్లా పోలీసు అధికారులు పెద్ది రమేష్ దాహార్తుల కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారు లతో పాటుగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహాయం

-రూ. 8.65 లక్షల యల్ఓసీ మంజూరు

ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



బుట్టాయిగూడెం మండలం నూతిరామన్నపాలెం గ్రామానికి చెందిన జరబాల సాయి రామ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందు తున్నాడు. ప్రమాదం కారణంగా ఆయనకు తక్షణ వైద్య సహాయం అవసరమైనప్పటికీ, కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో చికిత్సను కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని కలిసి తమ సమస్యను వివరించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, మానవత్వంతో ముందుకు వచ్చి మెరుగైన వైద్యం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. బాధితుడికి ఉత్తమ వైద్య సేవలు అందేలా రూ. 8 లక్షల 65 వేల లోన్ ఆఫ్ క్రెడిట్ (య ఓ సీ )ను మంజూరు చేయించారు. ఈ సహాయం ద్వారా సాయి రామ్‌కు అవసరమైన వైద్యం నిరాటంకంగా కొనసాగేందుకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయంలో అండగా నిలిచి సహాయం చేసినందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవలను కొనియాడుతున్నారు.

## నేడే బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ జాబ్ మేళా

-1315 మందికి పైగా ఉద్యోగావకాశాలు - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని పోలవరం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ (శుక్రవారం) జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా కరపత్రాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 16కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, సుమారు 1315 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పదో తరగతి నుండి పీజీ, బీటెక్, ఐటీఐ, ఫార్మసీ తదితర అర్హతలు కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ మేళాకు అర్హులని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు.

## స్వీయ గణనతో సమగ్ర సమాచారం భద్రం.

-జనాభా స్వీయ గణన చేసుకున్న మంత్రి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



భారతదేశ జనాభా గణన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన స్వగృహంలో స్వీయ గణన పోర్టల్ ద్వారా గురు వారం తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వీయ గణన విధానాన్ని ప్రతి కుటుంబం వినియోగించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ వివరాలను స్వీయ గణన పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా సమగ్ర, ఖచ్చితమైన జనాభా గణనకు సహకరించవచ్చని మంత్రి తెలి పారు. ఇది దేశ అభివృద్ధికి కీలకమైన అంశమని పేర్కొన్నారు .ప్రభుత్వ సంక్షేమ పథకాల సరైన అమలుకు జనాభా గణన ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే జనాభా గణన సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, అవసరమైన సమాచారం సమయానికి అందిం చాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని బాధ్యతా యుతంగా పాల్గొనా లని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ కె వి ఆర్ ఆర్ రాజు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనగణన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాదంపూడి దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

-జిల్లా మత్స్య శాఖ అధికారి బి. రాజ్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఉంగుటూరు మండలం బాదంపూడి లోని దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుటకు ఈనెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి బి. రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికీ, మత్స్యకారులు, యువకులు, జాలరులు సహకార సంఘాల సభ్యులు, చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులన్నారు. ఉపకార వేతనములు లేకుండా 20 సీట్లు ఉన్నయని, దరఖాస్తు దారులకు ఈ నెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు బాదంపూడిలోని మత్స్య శాఖ సహాయ సంచాలకులు వారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరపబడునని, ఎంపికైన వారి పేర్లు అదేరోజు సాయంత్రం 4 గంటల తరువాత కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలం మే, 1వ తేదీ నుండి జులై,31 వ తేదీ వరకు మూడు నెలలపాటు ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయిర్లలో చేపల పెంపకం గురించి బోధనా, మరియు ప్రాక్టికల్స్ తో కూడిన కోర్స్ బోధించడం జరుగుందని, శిక్షణానంతరం పరీక్షలు నిర్వహించి, ఉతీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు. 5వ తరగతి ఆపైనచదువుకుని, తెలుగులో చదవడం, రాయడం తెలిసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. సహాయ పరిశీలకులు, మత్స్య శాఖ హోదాకు తగ్గకుండా మత్స్య శాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపాలన్నారు. పూర్తి బయో డేటా వివరాలతో దరఖాస్తును ఈ నెల 23వ తేదీ లోగా సహాయ సంచాలకులు, మత్స్య శాఖ, బాదంపూడి, ఉంగుటూరు మండలం వారికి పంపాలన్నారు. ఇంటర్వ్యూ హాజరు అయ్యే వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ఆయన తెలియజేసారు. ఇతర వివరాలకు మత్స్య సహాయ సంచలకులు, బాదంపూడి ( సెల్ నెంబర్ 9573337484) లేదా మత్స్య శాఖ అధికారి, బాదంపూడి-1 (సెల్ నెంబర్ 7286993033) వారిని లేదా మత్స్య శాఖ అధికారి, బాదంపూడి- 2 (సెల్ నెంబర్ 9492337649 ) వారిని కార్యాలయ పనివేళలలో సంప్రతించాలన్నారు.

## ఆరోగ్యకరమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే బడేటి చంటి
- ఫైబ్రో స్కాన్, డెంటల్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అన్న తత్వంతో ప్రతి గురువారం తన క్యాంపు కార్యాలయంలో బడేటి శ్రీహరిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏలూరు నియోజకవర్గంలో ఎవరూ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ



కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పవర్‌పేటలో నిర్వహించిన ఈ వారపు శిబిరంలో ఫైబ్రో స్కాన్, డెంటల్ వైద్య సేవలను ఉచితంగా అందించారు. సాధారణంగా రూ.4,000 ఖర్చయ్యే ఫైబ్రో స్కాన్ పరీక్షను ఉచితంగా నిర్వహించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. డాక్టర్లు సుమంత్ గరిమెళ్ళ, గొల్ల గౌతమ్, టేకి శివసాయి హరిచందన వైద్య సేవలు అందించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకుని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి గురువారం సాధారణ వైద్య శిబిరాలతో పాటు, 15 రోజులకు ఒకసారి నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ సహకారంతో పేదలకు సుమారు 40 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నాయకులు, కార్పొరేటర్లు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## శబరి నదిలో గుర్తు తెలియని మగ మృత దేహం లభ్యం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని శబరి నదిలో ఒక మగ మృతదేహం లభ్యమైన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. విఆర్ పురం ఎస్ఐ సాదిక్ తెలిపిన వివరాల ప్రకారం శబరి నది బ్రిడ్జికి దగ్గరలో మగ శవం కొట్టుకొని వచ్చిశీదని ఎస్ఐ సాదిక్ తెలిపారు. మృతుడు వయస్సు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటాయని, చింత పిక్క రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్, కాకి రంగు ఫ్యాంట్ వేసుకొని ఉన్నాడని గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## నాలెడ్జ్ డే సందర్భంగా విద్యార్థినికి రు.48 వేల ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

విద్యకు తోడుగా నిలిచిన జై భీమ్ యువసేన ఫౌండేషన్ (నాలెడ్జ్ డే) సందర్భంగా విద్య ప్రాధాన్యతను మరొక్కసారి గుర్తు చేస్తూ, పశ్చిమగోదావరి జిల్లాలో ఒక హృదయాన్ని కదిలించే సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. జై భీమ్ యువసేన ఫౌండేషన్, గమళ్ళపేట ఆధ్వర్యంలో, యలమంచిలి లంక గ్రామానికి చెందిన చెవ్వేటి ప్రణీత అనే బీఎస్సీ నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి రూ.48,000 ఆర్థిక సహాయం అందించారు. ప్రణీత కుటుంబ పరిస్థితులు అత్యంత విషమంగా ఉన్నాయి. ఆమె తండ్రి మూగ మరియు చెవిటి సమస్యలతో బాధపడుతూ, ఇటీవల తన భార్యను కోల్పోయాడు. ఈ నేపథ్యంలో, తన కుమార్తె విద్యను



కొనసాగించడానికి అవసరమైన హాస్టల్ మరియు కాలేజీ ఫీజులు చెల్లించడం ఆయనకు భారంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితిని గుర్తించిన ఫౌండేషన్, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. ,మొత్తం రూ.48 వేల రూపాయలను సమకూర్చడం విశేషం. ఈ సహాయం ద్వారా ప్రణీత తన చదువును నిరాటంకంగా కొనసాగించగలదని ఆశాభావం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ “విద్య ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్ని కూడా మార్చగల శక్తి. ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదు. అందుకే మేము ఈ సహాయం అందించాము” అని తెలిపారు. గౌరవ అధ్యక్షులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ “సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం చేస్తే, ఎన్నో ప్రణీతల భవిష్యత్తు వెలుగొందుతుంది. ఇది ఒక చిన్న సహాయం అయినప్పటికీ, ఒక పెద్ద మార్పుకు నాంది అవుతుంది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు సామాజిక సేవకులు పాల్గొన్నారు. రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ తరపట్ల మదన్ మోహన్ రావు, వెటర్నరీ డాక్టర్ విష్ణు బాలాజీ, శిరగారపల్లి ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ విప్పర్తి రవిచంద్ర, ఎల్ఐసి ఏజెంట్ జల్లి నరసింహ మూర్తి, 104 డేటా ఆపరేటర్ వడ్డీ సురేష్ బాబు, డ్రైవర్ గంగులూరి సతీష్, ఎలక్ట్రికల్ ప్లంబింగ్ కాంట్రాక్టర్ బద్దే రవిచంద్ర నాని, విజయ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీమతి సుమలత, చిలకపాటి స్వప్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా “విద్యకు తోడుగా నిలబడితేనే సమాజం ముందుకు సాగుతుంది” అనే సందేశాన్ని జై భీమ్ యువసేన ఫౌండేషన్ బలంగా చాటిచెప్పింది. ఒక విద్యార్థి చదువు ఆగకుండా నిలబెట్టడం అంటే, ఒక కుటుంబానికి ఆశ, ఒక సమాజానికి వెలుగు అందించినట్లే. అని పలువురు అంటున్నారు.

## ఈనెల 18, 19 తేదీలలో ఏలూరులో “ఆర్గానిక్ మేళా”

### ఆరోగ్య పరిరక్షణకు సేంద్రియ ఎరువులతో పండించిన ఆహార పదార్థాల వినియోగంపై విస్తృత అవగాహన లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరులో ఈనెల 18, 19 తేదీలలో “ఆర్గానిక్ మేళా” నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి “ఆర్గానిక్ మేళా” ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రసాయనిక వాడకం ద్వారా పండించిన వ్యవసాయ ఉత్పత్తుల వలన కలిగే ఆరోగ్య దుష్ప్రభావాలు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంతో కలిగే ఆరోగ్య ఫలితాలపై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించేందుకు “ఆర్గానిక్ మేళా” నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 18, 19వ తేదీలలో ఏలూరులోని డిసిఎంఎస్ ఆవరణలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రారంభ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరిని పిలిచి ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా “ఆర్గానిక్ మేళా” నిర్వహించాలన్నారు. “ఆర్గానిక్ మేళా” లో సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా ప్రకృతి సాగు విధానంలో రైతులు పండించిన ఆహా



ర ఉత్పత్తులను ప్రదర్శన మరియు అమ్మకాలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి సాగు చేసే రైతులందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఏలూరు జిల్లాలో ప్రకృతి సేద్యం ద్వారా పండించిన వ్యవసాయ ఉత్పత్తులను వెబ్సైటు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఈ వెబ్‌సైట్ ద్వారా ఏలూరు జిల్లా రైతులు సహజ విధానాల్లో పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించేందుకు ఒక వేదికగా పనిచేస్తోందని, ఈ వెబ్సైట్ కూడా “ఆర్గానిక్ మేళా” లో ప్రజలందరికీ విస్తృతంగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించిన యం పి పి కారం లక్ష్మి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని గుల్లేటివాడ, టేకులూరు, కొక్కెరిగూడెం, కుంజవారి గూడెం గ్రామాలలోని పాఠశాలలను మండల యం పి పి కారం లక్ష్మి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలలోని అనేక సమస్యలను గుర్తించడం జరిగిందని, ఈ వేసవికాలంలో ఎండలు 40 డిగ్రీలు పైగా ఉన్నాయని, పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు తరగతి గదులలో ఫ్యాన్ లు లేవని, కొక్కెరిగూడెం పాఠశాలలో 38 మంది విద్యార్థులకు ఒకే ఒక్క టీచర్ ఉన్నారని, పాఠశాలలోని మంచినీటి బోరు పూడుకు పోవడం వలన విద్యార్థులకు నీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం



దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కుంజవారిగూడెం సరియం గుంపు పాఠశాలలో విద్యార్థులు పాఠశాలలో గచ్చు లేకపోవడం వలన మొద్దు గచ్చు పై కూర్చొని విద్యనభ్యసించాల్సిన పరిస్థితి దాపురించిందని, ఇన్నేళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో భావి భారత పౌరుల పరిస్థిని ప్రభుత్వాలు పట్టిపట్టనట్లు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండల యం పి పి తో పాటుగా సి.పి. యం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, సర్పంచ్ సవలం. మారయ్య, మండల నాయకులు కారం. సుందరయ్య, గుండిపూడి. లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏలూరు అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. మూడవ రోజు భాగంగా నగరంలోని పలు అపార్ట్‌మెంట్లలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశంపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో గందరగోళానికి లోనుకాకుండా, వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బయటకు వెళ్లే మార్గాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగంపై వివరించారు. అలాగే గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వ్యాపించిన సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్యాస్ లీకేజీ గుర్తించే విధానం, మంటలను ప్రారంభ దశలోనే అదుపులోకి తీసుకురావడం ఎలా అనే విషయాలపై సిబ్బంది ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ నివాసితులు చురుకుగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అగ్నిప్రమాదాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు.

## బాధితులకు న్యాయం చేయాలి :దళిత సంఘం నేతలు డిమాండ్

- గొల్లపాలెం పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన.
- ఐదు రోజులైనా కేసు ఎందుకు నమొదు చేయలేదు.
- న్యాయం జరగకపోతే జనసమీకరణతో ఉద్యమం చేపడతాం.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మండల కేంద్రమైన కాజులూరులో ఇద్దరు మహిళలకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని లేని పక్షంలో త్వరలో ఒక నిర్ణయానికి వచ్చి పోలీస్ స్టేషన్ ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామని పలువురు దళిత సంఘం నేతలు స్పష్టం చేశారు. ఈమేరకు గురువారం గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ని గత ఐదు రోజులు క్రితం పెట్టిన కేసు విషయంలో కలవడానికి వచ్చి ఆయన లేని కారణంగా బాధితురాలు సన్నపు లక్ష్మి , ఆమెకు మద్దతుగా నిలిచిన పలువురు దలళిత సంఘం నేతలు మీడియాతో మాట్లాడారు. కాజులూరు గ్రామంలో న్యాయం కోసం జనసేన నాయకుడి ఇంటి వద్దకు వెళ్లిన ఇద్దరు మహిళలను కులం పేరుతో దూషించాడని స్థానిక గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కి వచ్చి తమకు న్యాయం చేయాలని కులం పేరుతో దూషించిన అన్యం శ్రీరామమూర్తి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు సన్నపు లక్ష్మి, ఆకుల నాగదేవి అనే ఇద్దరు మహిళలు పిర్యాదు




చేసిన విషయం విదితమే.

దీంతో విషయం తెలుసుకున్న కుల సంఘం పెద్దలు, నాయకులు మహిళలకు అండగా నిలిచారు. సంఘటన జరిగి ఐదు రోజులు అవుతున్న ఎస్సై మోహన్ కుమార్ ఇప్పటివరకు కేసు విషయంలో సరైన సమాధానం కూడా చెప్పట్లేదు అని మాకు న్యాయం చేయాలని దళిత సంఘాలని ఆశ్రయించగా మాల మహానాడు, కమ్యూనిస్టు, బీఎస్పీ నాయకులు గురువారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కి వస్తే ఎస్సై మోహన్ కుమార్ లేకపోవడంతో ఈసందర్భంగా బాధితురాలు స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంచి సిద్ధాంతాలతో ముందుకు వెళ్తున్నారని అలాంటి సిద్ధాంతాలు గల పార్టీలో ఇలాంటి నాయకులు ఉండడంతో పార్టీ ప్రతిష్టకు భంగం కలుగుతుందని బాధితులకు న్యాయం జరగాలంటే ముందుగా అన్యం శ్రీరామచంద్ర మూర్తిని పార్టీ నుండి బహిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు . అలాగే రామచంద్రపురం నియోజకవర్గం జనసేన నేతలు కూడా వెంటనే స్పందించి ఈ సంఘటనపై ముందుకు వచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రెండు రోజుల్లో బాధిత మహిళలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాజులూరు మండలంలో ప్రతి గ్రామంలోనూ జన సమీకరణ చేసి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలియజేస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు, జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు ఏనుగుపల్లి కృష్ణ, బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాతా సుబ్రహ్మణ్యం, విద్యార్థి సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి బుల్లి రాజు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు ఆదినారాయణ, గొల్లపాలెం మాజీ సర్పంచ్ బాబురావు, మాల మహానాడు కాజులూరు మండల ప్రెసిడెంట్ బుల్లెట్ రాజు, కరప మండలం ఎస్సీ సెల్ నాయకులు పులపకూర శుభ మహేష్, పోల్నాటి సూర్య చంద్ర, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి 22 నెలల్లో రూ40 కోట్లు

**రూ.68 లక్షలుతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం : మంత్రి వాసంశెట్టి సుభాష్**



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం.** రామచంద్రపురం మునిసిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రజా సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు పనులను ప్రారంభిస్తూ పట్టణ అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చారు. గడిచిన 22 నెలల్లో రామచంద్రపురం పట్టణంలో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి సుభాష్ వెల్లడించారు. మున్సిపల్ సాధారణ నిధులు 14 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు 2.40 కోట్లు, ప్రత్యేక నిధులు 3 కోట్లు, రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించిన 3 కోట్లు, ప్రత్యేక నిధులు రెండు పాయింట్ 2.25 కోట్లుతో అభివృద్ధి చేశామన్నారు. అలాగే పట్టణంలో త్రాగునీరు పైపులైన్లు కోసం అమృత్ 2.0 పథకం కింద 15.75 కోట్లు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో నిర్వహిస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిలో భాగంగా గురువారం ఒక్కరోజే రూ.68 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టమని మంత్రి సుభాష్ వెల్లడించారు ఈ అభివృద్ధి పనుల ద్వారా రామచంద్రపురం పట్టణంలో మరిన్ని మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ప్రతి వార్డులో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపడుతూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి**



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా.** జిల్లాలో భవన నిర్మాణ రంగ కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణ రంగ కార్మికుల భీమా పథకంలో నమోదైన కార్మికులకు వివాహ కానుక పథకం కింద 20 వేల రూపాయలు, ప్రసూతి ప్రయోజనం కింద 20 వేల రూపాయలు, సహజ మరణంనకు 60 వేల రూపాయలు, అంత్యక్రియలకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగిన భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారు ఈ భీమా పథకానికి అర్హులని, వారి దగ్గరలోని సహాయ కార్మిక శాఖాధికారి కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మికుల భీమాపథకంలో నమోదు కావాలన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు కింద ఒకసారి మాత్రమే 50 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సంవత్సరానికి కేవలం 12 రూపాయలు ప్రీమియం చెల్లించాలన్నారు. వివరాలకు దగ్గరలోని కార్మిక శాఖ కార్యాలయంలో లభ్యమవుతాయన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో విద్య ఆగకుండా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తక్షణ చర్యలు



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి** ఆర్థిక సమస్యల కారణంగా చదువు మధ్యలో నిలిచిపోయిన ఇద్దరు బాలికల విద్య కొనసాగేందుకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అగిరిపల్లికి చెందిన రామకోటేశ్వరరావు తన కుమార్తెలను ప్రైవేట్ పాఠశాలలో చదివించలేక ఫీజు బకాయిల కారణంగా టీసీలు ఇవ్వకపోవడంతో చదువు ఆగిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ ఆదేశాలతో అధికారులు వెంటనే చర్యలు తీసుకుని టీసీలు పొందించి, బాలికలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 2, 5 తరగతుల్లో చేర్పించారు. వారికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్ అందజేసి విద్యలో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు రామకోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## జనగణన-2027లో మంత్రి కందుల దుర్గేష్ తొలి అడుగు

**రాజమహేంద్రవరంలోని తన నివాసంలో స్వయంగా జనగణన వివరాలు నమోదు చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్**



**ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన జనగణన-2027 ప్రక్రియలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పాల్గొని తొలి అడుగు వేశారు. గురువారం రాజమహేంద్రవరంలోని తన నివాసంలో మండల అధికారుల సమక్షంలో తన కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేశారు. వివరాల నమోదు పూర్తయిన అనంతరం వాటిని క్షుణ్ణంగా సరి చూసుకుని, ప్రక్రియ విజయవంతంగా ముగియడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిపాలనలో జనగణన అనేది అత్యంత ప్రధానమైన అంశమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం మారుతున్న జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వాల లక్ష్యమని తెలిపారు. దేశంలో స్త్రీలు, పురుషులు, పిల్లలు మరియు ఇతరుల సంఖ్య కచ్చితంగా తెలిసినప్పుడే ప్రభుత్వం సరైన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను రూపొందించడానికి వీలవుతుందని ఆయన వివరించారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' అవకాశం ఉందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే 1వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు నేరుగా ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. "నేను జనగణనలో పాల్గొని నా వివరాలను నమోదు చేసుకున్నాను.. మీరు కూడా ఉత్సాహంగా పాల్గొనండి" అని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను నమోదు చేయించడం ద్వారా దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని, తద్వారా రాబోయే తరాలకు మెరుగైన ప్రణాళికలు అందేలా చూడాలని ఆయన కోరారు.

## జన గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా** దేశాభివృద్ధిలో కీలకమైన జన గణన ప్రక్రియలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం దెందులూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏలూరు ఆర్డీవో కిషోర్ తో కలిసి "జన గణన స్వీయ నమోదు" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జనగణన స్వీయ నమోదు చేపట్టే వెబ్సైటును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ: "ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ప్రణాళికలు ప్రతి పేదవాడికి చేరాలంటే సరైన గణాంకాలు ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈసారి ప్రవేశపెట్టిన 'స్వీయ నమోదు'పద్ధతి ద్వారా ప్రజలు తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఈనెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్వీయ నమోదు కార్యక్రమం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అందించే వెబ్ సైట్ ద్వారా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దీనిపై గ్రామ స్థాయిలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు." సాంకేతికతను ఉపయోగించుకోవాలి: "మారుతున్న కాలానికి అనుగుణంగా జన గణన ప్రక్రియలో సాంకేతికతను జోడించడం హర్షణీయమని, ప్రజలు తమ మొబైల్ ఫోన్లు లేదా ఇంటర్నెట్ ద్వారా తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు. తద్వారా నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం యొక్క అవసరాలను ప్రభుత్వం గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు." జన గణన ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలు క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని, ప్రజలు ఎటువంటి అపోహలు లేకుండా వివరాలు అందజేయాలని కోరారు. అనంతరం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని ఆర్డీఓ కిషోర్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో కిషోర్, ఎంపీడీవో ప్రతాప్, తహశీల్దార్ సుమతి, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో 'అకాడమిక్ ఎక్సలెన్స్' ప్రోగ్రాం ఘన ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట** ప్రముఖ విద్యాసంస్థ అయిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో 'అకాడమిక్ ఎక్సలెన్స్ (ఏఈ)' ప్రోగ్రాం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఏఈ లోగో ఆవిష్కరణతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ ఇన్‌చార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ హాజరుకాగా, గౌరవ అతిథులుగా హై స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ ఉషశ్రీ పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల ఉన్నతి కోసం పలు మార్పులు తీసుకువస్తున్నాయని, అందులో భాగంగానే 'అకాడమిక్ ఎక్సలెన్స్' ప్రోగ్రాంను ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, ఉషశ్రీ ఈ ప్రోగ్రాం విధి విధానాలను తల్లిదండ్రులకు వివరించారు. ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో 3, 4, 5వ తరగతుల విద్యార్థుల కోసం పరిమిత సంఖ్యలో శ్రీ చైతన్య బ్రాంచుల్లో మాత్రమే ఈ ప్రోగ్రాం ప్రారంభించారని, వాటిలో రావులపాలెం బ్రాంచ్ ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ మూర్తి, ప్రైమరీ ఇన్‌చార్జ్ బేబీ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ రాజేశ్వరి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఘన సత్కారం.. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అభినందనలు



**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం** మండలం టేకుల బోరు జూనియర్ కళాశాలలో బైపీసీ, ఎంపీసీ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను సిపిఎం పార్టీ మండల, జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ, టేకుల బోరు జూనియర్ కళాశాల నుండి నాలుగు మండలాల్లో టాపర్‌గా నిలిచిన జక్కుల సౌమ్య బైపీసీ విభాగంలో 960 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టారని తెలిపారు. కోతుల గుట్టలో ఉన్న ఏ.పి టి. డబ్ల్యు.ఆర్ కాలేజీ విద్యార్థిని బందారు వర్షిత 960/1000 మార్కులు సాధించారని అలాగే శ్రీ వర్షిని 880 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, ఎంపీసీ విభాగంలో పసుపులేటి ప్రేమ్ చంద్ 451 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి వారి కృషి, పట్టుదలతో పాటు కుటుంబ సభ్యుల సహకారం, కళాశాల ఉపాధ్యాయుల శ్రమ కీలకమని అన్నారు. కారం జయసుధ, తాళ్లూరి శ్రీనివాసరావు, కొండఈశ్వర్లు, తలగాని నాగరాజు, గడ్డిపాటి షణ్ముఖరావు, జెర్మియా, ఆవుల సత్యనారాయణ, రిటైర్డ్ ఆర్మీ ఆశీర్వాదం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణ - జంతువుల విశిష్టత

**మాంటిస్సోరి విద్యార్థుల వినూత్న ప్రదర్శన**




**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి** పర్యావరణ పరిరక్షణ మరియు అంతరించిపోతున్న వన్యప్రాణులపై అవగాహన కల్పిస్తూ తాళ్లపూడి గ్రామంలోని మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణంలో ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు వివిధ అడవి జంతువుల వేషధారణలో అలరించారు. చిన్నారులు పులులు, సింహాలు, ఏనుగులు మరియు ఇతర అడవి జంతువుల వేషాలు ధరించి, అడవుల్లో జంతువుల జీవనశైలిని, వాటి ప్రాధాన్యతను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. పర్యావరణ సమతుల్యతలో అడవుల పాత్ర ఎంత కీలకమో చిన్నారులు తమ ప్రదర్శన ద్వారా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ వి.వి. అనిస్ మాట్లాడుతూ.. విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. అంతరించిపోతున్న అడవులను, మూగ జీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పర్యావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను అరికట్టాలంటే వన్యప్రాణుల విశిష్టతను ప్రజలు గ్రహించాలి. ఇంతటి చక్కని సందేశాత్మక కార్యక్రమాన్ని రూపొందించిన ఉపాధ్యాయులను డైరెక్టర్ అనీష్ ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయసులోనే విద్యార్థులకు ప్రకృతి పట్ల మక్కువ కలిగించడం అభినందనీయం. తమ పిల్లలు అద్భుతమైన వేషధారణతో సందేశాన్ని ఇవ్వడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి మాడభూషి కృష్ణ ప్రసాద్‌కి ఘన నివాళి



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అసామాన్య ప్రతిభా శీలి, ఆంగ్ల భాష నిపుణులు మాడభూషి కృష్ణ ప్రసాద్ (72) ఇటీవల మరణించిన నేపథ్యంలో గురువారం స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటుచేసి మాడభూషికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు, ఉపాధ్యక్షులు పీతల ఆనంద్, కార్యదర్శి కే వి వి సత్యనారాయణ, కన్వీనర్, లైబ్రేరియన్ వి. శాంత కుమారి, పిఆర్ఓ ఎం ఎన్ వి సాంబశివరావు, సభ్యులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, పిఎస్ ప్రతాపరాజు, కానుకొలను శ్రీనివాస్, మజ్జి సన్యాసినాయుడు, కొప్పినీడి కళ్యాణ్ కుమార్, పోలిశెట్టి క్రాంతి కుమార్, ఎస్.జయప్రకాష్, చల్లా అన్నపూర్ణేశ్వరరావు తదితరులు కృష్ణప్రసాద్ మృతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. మాడభూషి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కృష్ణప్రసాద్ సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా, స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వృత్తి ఉపాధ్యాయుడిగా ఉన్నా, ప్రవృత్తి సాహితీరంగంలో రచన వ్యాసంగంగా కలిగి ఉన్న కృష్ణ ప్రసాద్ ఆంగ్ల భాషపై ఉన్న పటుత్వాన్ని ప్రస్తావించారు. దూషణ భూషణాలను సమానంగా స్వీకరించే వారని, మంచి విలువలు కలిగిన విజ్ఞానఖనిని ఈ సమాజం కోల్పోయిందని, కృష్ణ ప్రసాద్ వంటి మహోన్నత వ్యక్తుల ఆశయాలను ఆచరించ కలిగినప్పుడే మనం వారికి ఇచ్చే ఘన నివాళి అంటూ కమిటీ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాలకొల్లు శాఖ గ్రంథాలయం సభ్యునిగా కొనసాగుతున్న మాడభూషి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం** ఉద్యోగమేళా స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలనందు వికాస మరియు ఎ.పి.స్కిల్ డెవెలప్మెంట్ ఆధ్వర్యంలో లో శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్. నరసింహారావు, ప్రిన్సిపాల్ కె.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు,1300 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వికాస మేనేజర్ రమేష్, హరి తెలిపారు. ఈ కార్యాక్రమం లో కరాటం ప్రవీణ్, వై.వరప్రసాద్, బి.శ్రీనివాస్, జాన్‌పాల్, కె.శ్రావణ్ దిలీప్, వెంకట్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి** కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన భారత దేశ జనాభా గణనను కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన దేశ అభివృద్ధికి కీలకమని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల శివరామ కృష్ణ, బేతిన నారాయణ, సిద్ద దుర్గా ప్రసాద్, కాకర్ల వంశీ, నాయుడు వీర్రాజు, పెనుమాక జయరాజు, నాగేంద్ర మణిరామ్, శర్మ, గెల్లా సురేష్, మాదిరెడ్డి సతీష్, బొండాడ సత్యనారాయణ, కొక్కిరిపాటి వెంకటేష్, చౌటపల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## అమ్మవారి జాతర తీర్థ మహోత్సవం సందర్భంగా శాంతి కమిటీ తో సదస్సు



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం** అమలాపురం రూరల్ మండలం బండారు లంక గ్రామంలో వెంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ గంగాదేవి మురుగులమ్మ అమ్మవారి జాతర - తీర్ధ మహోత్సవాల సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీ సంఘటన చోటుచేసు కోకుండా శాంతి కమిటీ సభ్యులతో అధికా రులు గురువారం సమీక్ష సమావేశం నిర్వ హించారు. తాసిల్దార్ వి ఎస్ దివాకర్ అధ్య క్షతన జరిగిన సమావేశంలో శాంతి కమిటీ సభ్యులను పోలీస్, రెవెన్యూ అధికారులు సూచనల మేరకు జాతర తీర్థ మహోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ వై శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామంలో భూవివాదం - బాధిత మహిళకు న్యాయం చేయాలంటూ గ్రామస్థుల డిమాండ్



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట** ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో భూవివాదం ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. గ్రామ చివారులోని బుల్లియ రేవు ప్రారంభంలో కొన్ని సంవత్సరాల క్రితం కోటూరి లక్ష్మి మూడు సెంట్ల ఇళ్ల స్థలం కొనుగోలు చేసుకుంది. కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన ఆ స్థలంలో ఇటీవల ఇల్లు నిర్మించుకోవాలని ఆమె ఏర్పాట్లు చేసుకుంటుండగా, అనుకోని సమస్య ఎదురైంది. అదే ప్రాంతానికి ఆనుకొని ఉన్న స్థలాన్ని ఇటీవల బృందావన సుధాకర్ అనే వ్యక్తి కొనుగోలు చేసి నిర్మాణ పనులు చేపట్టాడు. ఈ క్రమంలో లక్ష్మిని ఉద్దేశించి ఆమె కులాన్ని ప్రస్తావిస్తూ అవమానకరం గా మాట్లాడటమే కాకుండా, "ఇక్కడ నువ్వు ఇల్లు కట్టలేవు, ఎలా కడతావో చూస్తా" అంటూ బెదిరింపులకు దిగినట్లు, అవసరమైతే నీవు పెట్టుకొన్న డబ్బులు నీకు పడేస్తాను స్థలాన్ని నాకు అమ్మెయ్యాలని బాధితురాలు ఆరోపిస్తోంది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన లక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేసింది. అయితే సమస్య పరిష్కారం కాలేదని, పైగా తనకు లాయర్ నోటీసు పంపించారని కన్నీళ్లు పెట్టుకుంది. తాను ఎలాంటి తప్పు చేయలేదని, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన స్థలంలో ఇల్లు నిర్మించుకోవడం తన హక్కు అని ఆమె పేర్కొంది. బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసి తనకు రక్షణ కల్పించాలని కోరింది. కుల వివక్షతో బెదిరింపులకు పాల్పడటం చట్టరీత్యా నేరమని, దీనిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది. సామాజిక న్యాయం, సమానత్వం పరిరక్షణలో భాగంగా ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 17 ఏప్రిల్ 2026

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతు ఇవ్వడంపై దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్ పి ఓ లకు) మద్దతు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న 200కు పైగా రైతు–ఉత్పత్తిదారుల సంఘాల విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడంపై జిల్లా యంత్రాంగం మే 1 నుంచి దృష్టి సారిస్తుంది. గురువారం కూడేరు మండలంలోని ముద్దలపురంలోని రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆర్ ఎన్ ఎఫ్ పి సి ఎల్ యొక్క అత్యాధునిక చిరుధాన్యాలు, వేరుశనగ విలువ జోడింపు కర్మాగారాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ, జిల్లాలో అరటి ఒక ప్రధాన ఉద్యాన పంట అని, దీనికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. కూడేరు తహసీల్దార్ ఉదయ భాస్కర్‌తో కలిసి తయారీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ చిరుధాన్యాల బిస్కెట్లు, వేరుశనగ చిక్కీల తయారీ ప్రక్రియను నిశితంగా పరిశీలించి, ఆర్ఎన్ఎఫ్‌పిసిఎల్ డైరెక్టర్ డా.వైవిని విచారించారు. మల్లా రెడ్డి, ఆ యూనిట్ ఎదుర్కొంటున్న మార్కెటింగ్ కార్యక్రమాలు ఇతర ఇబ్బందుల గురించి వివరించారు. సహజ వ్యవసాయాన్ని మరింత ఉధృతంగా ప్రోత్సహించాలని, అలాగే సామూహిక మార్కెటింగ్ విలువ జోడింపు చేపట్టేందుకు వీలైనన్ని ఎక్కువ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఎఫ్ పి ఓ ల ను ఏకతాటిపైకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ యాక్సియన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్‌కు సలహా ఇచ్చారు. "ప్రస్తుతం, అన్ని ఎఫ్ పి ఓ లు విలువ జోడింపులో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాయి, దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. రూ.6 కోట్ల ఫ్యాక్టరీలో జరుగుతున్న తయారీ నాణ్యతను ప్రశంసిస్తూ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అనేక ఉత్పత్తులను తయారు చేస్తూ, దేనిపైనా దృష్టి పెట్టకుండా బలమైన "బ్రాండ్ ఇమేజ్"ను అభివృద్ధి చేసుకోవడానికి బదులుగా, కేవలం రెండు "హీరో" ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించి, స్థానిక ప్రత్యక్ష–వినియోగదారుల అమ్మకాలు, ఎగుమతుల వరకు సాధ్యమయ్యే అన్ని మార్కెటింగ్ మార్గాలను ప్రయత్నించాలని కోరారు. ధృవీకరించబడిన సేంద్రీయ (భాగస్వామ్య హామీ పథకం) కూరగాయలు, వేరుశనగ కోసం ఏ ఎఫ్ ఇసి ఇప్పటికే 175 మంది రైతులతో కలిసి పనిచేస్తోందని రెడ్డి తెలిపారు. "అనంతపురం జిల్లాలోని 8 మండలాల్లో 20,000 మంది మహిళా రైతుల ద్వారా సాంప్రదాయ రైతులను సహజ వ్యవసాయ పద్ధతులు పాటించేవారిగా మార్చడాన్ని మేము ప్రోత్సహిస్తున్నాము," అని ఆయన తెలిపారు. వర్షాధార వ్యవసాయంలో ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని, ఏ ఎఫ్ ఇసి ద్వారా రక్షిత నీటిపారుదల పద్ధతిలో దానిని ఎలా తగ్గించవచ్చో ఆనంద్ విన్నారు. ఆర్ ఎన్ ఎఫ్ పి సి ఎల్ యొక్క ఇతర సిబ్బంది మురళి, కమ్యూనికేషన్ ఆఫీసర్ రమేష్, సతీష్, కె.ఎన్. రాధ కలెక్టర్‌తో సంభాషించారు.





## మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం

### -తరలివచ్చిన విద్యార్థులు

### -ప్రశ్నాపత్రాలు విడుదల చేసిన పిడిఎస్ యూ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థుల్లో ఎంసెట్ పట్ల భయాన్ని పోగొట్టేందుకు, ఎంసెట్ పరీక్ష విధానం ఎలా ఉంటుందో తెలియజేసేందుకు పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతమయింది. స్థానిక సప్తగిరి కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ మాదిరి పరీక్ష ప్రశ్నాపత్రాలను పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, సప్తగిరి ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, ఏవో గంగిరెడ్డి తదితరులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పరీక్షకు దాదాపు 450 మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. ఎంసెట్ వంటి కీలకమైన ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మార్గదర్శకంగా ఈ మోడల్ పరీక్ష ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందంజలో ఉండేందుకు సరైన మార్గనిర్దేశం, సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పిడిఎస్ యూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ మోడల్ ఎంసెట్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన,పారదర్శకతకు పెద్దపీట వేశామన్నారు. విద్యార్థులకు ఎంసెట్ పరీక్ష వాతావరణాన్ని అనుభవించేలా ప్రశ్నాపత్రాలు రూపొందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ జ్ఞానాన్ని పరీక్షించుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ మోడల్ పరీక్ష ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మోడల్ పరీక్షలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం తమ సంఘం ఎప్పటికీ ముందుంటుందని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం కూడా ఇలాంటి మోడల్ పరీక్షలను అధికారికంగా నిర్వహించి, పేద విద్యార్థులకు ఉచితంగా అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన సప్తగిరి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులకు పి.డి.ఎస్.యు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నందీష్, అనుదీప్, నాగేంద్ర, మహేష్, లక్ష్మీపతి, అభి, అనిల్, గౌరీశంకర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

### -నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, ఓపెన్ డ్రింకింగ్ పై పోలీసు యంత్రాంగం హిందూపురంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. బుధవారం రాత్రి నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో పోలీసు శాఖ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించింది. పట్టణంలోని మోడల్ కాలనీలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఎస్సైలు శ్రీధర్, నరేంద్ర తన సిబ్బందితో కలిసి ప్రధానమైన ప్రాంతాలలో నిఘా నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పలు ప్రాంతాలలో నైట్ విజన్ డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, అనుమానాస్పదంగా కనిపించే చలనాలను రికార్డు చేశారు. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచూ నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## 11 గంటల వరకే తరగతులు నిర్వహించాలి

### -విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా ఉదయం 11 గంటల వరకు మాత్రమే తరగతుల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాలలో రోజురోజుకు ఎండ తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా ఒంటిబడి పాఠశాలల సమయాలను తక్షణమే మార్పు చేయాలని కోరారు. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయాలలో వేడి ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు అలసట, డీహైడ్రేషన్ వంటి సమస్యలకు గురవుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాలకు నడుచుకుంటూ రావడం వల్ల ఎండ ప్రభావం మరింతగా ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు అమ్మవారు నమ్మక ఇల్లంతా పేర్కొన్నారు. తాగునీటి కొరత, సరైన సౌకర్యాల లేమి కారణంగా ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఒంటిబడి పాఠశాలల తరగతులను ఉదయం వేళల్లో నిర్వహించి, గరిష్ఠంగా ఉదయం 11 గంటల వరకు మాత్రమే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మార్పు వల్ల విద్యార్థుల ఆరోగ్యం కాపాడటమే కాకుండా, సౌకర్యవంతంగా చదువుపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గౌరీ శంకర్, దేవా, సునీల్, విజయ్, నయీమ్, రయాన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవా జాతీయ సదస్సుకు హాజరైన మున్సిపల్ కమిషనర్

### -పరిపాలన, మౌలిక సదుపాయాల కల్పనపై దిశా, నిర్దేశం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గోవా రాజధాని పనాజీలో జరిగిన జాతీయ స్థాయి సదస్సుకు హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ నగరాల అభివృద్ధి, పట్టణ పాలనలో ఆధునిక పద్ధతులు, స్వచ్ఛత, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సేవల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై దిశా నిర్దేశం చేసినట్లు కమిషనర్ చెప్పారు. దీనికి తోడు సదస్సులో సదస్సులో పట్టణాభివృద్ధికి సంబంధిత ఉత్తమ పద్ధతులు, సాంకేతిక వినియోగం, స్మార్ట్ సిటీ విధానాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి అంశాలపై చర్చలు జరిగాయని చెప్పారు. ఈ చర్చల ద్వారా హిందూపురం పట్టణ అభివృద్ధికి ఉపయోగపడే పలు సూచనలు, అనుభవాలను పంచుకున్నట్లు కమిషనర్ తెలిపారు. జాతీయ సదస్సులో పాల్గొనడం ద్వారా హిందూపురం మున్సిపాలిటీ సేవలను మరింత మెరుగుపర్చడానికి కొత్త ఆలోచనలు, ప్రణాళికలను అమలు చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## అగ్ని ప్రమాదలపై అప్రమత్తంగా మెలగాలి

### అగ్ని మాపక అధికారి ప్రభాకర్

ప్రజాభూమి, హిందూపురం



జాతీయ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట విపత్తు స్పందన మరియు స్థానిక అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో హిందూపురం, పరిసర ప్రాంతాల్లో మూడు రోజులుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని శ్రీకంఠపురంలోని



అపార్ట్మెంట్లలో నివాసం ఉంటున్న వారికి, స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా వ్యవహారించాలి... అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, ఎల్ ఎఫ్ లు శ్రీనివాసులు, రంజిత్ కుమార్ లు కూలంకుషంగా వివరించారు. వంట పనులు పూర్తి అయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వ ఆర్పి వేయాలని, పైపు లేకేజిల ఎప్పటికప్పుడు పరిశీలించి ఏజెన్సీల సిబ్బందికి తెలియచేయాలని, వంట గదిలో కిరోసిన్, పెట్రోల్ వంటివి ఉంచుకోకూడదని సూచించారు. గ్యాస్ లీక్ అయిన సమయాల్లో విద్యుత్ స్విచ్ లు ఆన్..ఆఫ్ చేయకూడదని తెలిపారు. అపార్ట్మెంట్ లలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు లిఫ్ట్ లు ఉపయోగించకుండ మెట్ల మార్గం ను ఉపయోగించాలని ప్రభాకర్ వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డివోపి సురేష్ కుమార్, ఎఫ్ ఎం లు నాగార్జున, బివి అశోక్, ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

## వార్షిక ఫైరింగ్ సాధనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

### -4 వెపన్స్ ద్వారా ఫైరింగ్ సాధన చేసిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



జిల్లా ఎస్పీ పి.జగదీష్ గురువారం నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఏ.కె 47, ఇన్సాస్ ఎల్ ఎం జి, గ్లాక్ ఫిస్టల్ , ఎం.పి 5 ల ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. అనంతపురం మండలం ఇటుకలపల్లి సమీపంలో ఉన్న మన్నీల ఫైరింగ్ రేంజ్ లో పోలీసు



అధికారులు, సిబ్బంది నిర్వహించిన ఫైరింగ్ సాధనలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. జిల్లా ఎస్పీతో పాటు తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విన్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు సిబ్బంది ఫైరింగ్ సాధన చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అత్యవసర సమయాలలో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని ఎస్పీ సూచించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి దిశా నిర్ధేశీ చేశారు.

## విలువలతో కూడిన విద్యకు పాంచజన్య పాఠశాల గుర్తింపు...

### -జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం దక్కడం అభినందనీయం--పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలను, వివిధ పోటీ పరీక్షలలో పాల్గొనేలా విద్యార్థి దశ నుంచే మంచి శిక్షణ ఇస్తూ, విలువలను నేర్పుతుండడంతో రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపు లభించిందని పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. 4వ రాష్ట్రస్థాయి ఏపిపియు ఎస్ ఎం ఎ – ఎస్ఏటి 2025–26 పోటీ పరీక్షల్లో శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నారు. ఈ విషయంపై గురువారం పాఠశాలలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు వివరాలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 639 ప్రైవేట్ పాఠశాలలు ఈ పరీక్షల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాఠశాలకు ప్రథమ స్థానం దక్కడంతోపాటు రాష్ట్ర స్థాయిలో సైతం ప్రథమ స్థానం రావడం సంతోషంగా ఉందన్నారు. దీనిపై ఈనెల 8వ తేదీన గుంటూరులో నిర్వహించిన ఎస్ఏటి అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో పాఠశాలకు చెందిన సుప్రియ, బషీరా, ప్రత్యూష, ఫైజా హార్మన్ సాయి కృష్ణ, ఫైజా అంజుమ్, హర్షిత, హిదాయత్ హార్మన్, అర్బా రాష్ట్రస్థాయిలో అవార్డులు తీసుకోవడం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యార్థులకు కేవలం అకాడమిక్ లోనే కాకుండా పోటీ పరీక్షల్లో కూడా తమ ప్రతిభను చాటుతూ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ విజయం విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డివస్ నందకుమార్, ఏఓ భాస్కర్, సుపరిటెండెంట్ విజయేంద్ర, హెచ్ఎం గాయత్రి, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఎస్ ఏ టి ఇంచార్జ్ ఉపాధ్యాయిని సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పరీక్షలు రాసి ద్విచక్ర వాహనంలో పట్టణానికి వస్తున్న ఇద్దరు డిప్లమో విద్యార్థులను జెసిబి వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురైన సంఘటన గురువారం హిందూపురం సమీపంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం సమీపంలోని బిట్ కాలేజీలో డిప్లమో ఫైనల్ ఇయర్ చదువుతున్న గోరంట్ల కు చెందిన అనిల్ కుమార్, మండలం నీలకంఠాపురంకు చెందిన భరత్ చంద్ర ఇద్దరు మిత్రులు కళాశాల నుండి నుండి హిందూపురం వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో చౌడేశ్వరి కాలనీ -- కొట్నూరు మధ్య ఉన్న పెట్రోల్ బంక్ దగ్గర వేగంగా జెసిబి వాహనం ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు విద్యార్థులు రోడ్డుపై పడిపోయి రక్తపు మడుగులో కొట్టుమిట్టాడారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ అనిల్ కుమార్ పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. మరోవైపు భరత్ చంద్రకు కాలికి తీవ్ర గాయాలు కావడంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా యువ నాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తార్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం జిల్లాకు చెందిన దూదేకుల సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తార్ కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తార్, దూదేకుల అధికార ప్రతినిధిగా, పార్టీలో కార్యకర్తగా, పలుపదవుల్లో చురుకుగా వ్యవహరిస్తూ, స్థానిక, జిల్లాల నేతలు, నాయకులతో పాటు ఉమ్మడి జిల్లాలో యువనేతగా రాష్ట్ర నాయకత్వం గుర్తింపు పొందింది. తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, యువ నేత పరిటాల శ్రీరామ్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా భూమి ప్రతినిధి, సీనియర్ జర్నలిస్ట్ డి రాజా హొన్నూర్, రాష్ట్ర, జిల్లా దూదేకుల సంఘ సభ్యులు, ఇతర నాయకులు డాక్టర్ ఉమర్ ముక్తార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హిందూపురంలో అగ్నిమాపక వారోత్సవాలు

### -ప్రమాదాల నివారణపై ప్రయోగాత్మక అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు గురువారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి సుప్రీం అపార్ట్ మెంటు ,శ్రీకంఠ అపార్ట్ మెంటు, శ్రీకం ఠపురం నివాస గృహాల వద్ద ప్రజలకు ప్రయోగాత్మక అవగాహన కల్పించారు. ముఖ్యంగా వంటగదిలో అగ్ని ప్రమాదాలు జరగనప్పుడు, ఎల్.పి.జి.వాడకం పూర్తి అయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వా ఆర్పి వేయాలని సూచించారు. పైపు నందు గ్యాస్ లీక్ అవుతుందో లేదో పరిశీలన చేసుకోవాలని, వంటగదిలో కిరోసిన్, పెట్రోల్ వంటివి ఉంచుకోరాదని తెలిపారు. గ్యాస్ లీక్ అయినప్పుడు ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్, ఆఫ్ చేయరాదని తెలిపారు. అపార్ట్ మెంట్ లలో ప్రమాదాలు జరిగినప్పుడు లిఫ్ట్ వాడకూడదని, మెట్లు మార్గంలోనే రావాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఎంపీసీలో నాగ జాహ్నవి అత్యుత్తమ ప్రతిభ

### కాలవ రమణ కుమార్తెకు అభినందనలు తెలిపిన పాత్రికేయ కుటుంబం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టుగా పని చేసిన సీనియర్ జర్నలిస్టు, కీర్తిశేషులు కాలవ వెంకటరమణ కుమార్తె నాగ జాహ్నవి బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 470/464 మార్కులు సాధించింది. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న నారాయణ కళాశాల లో చదువుతున్న జాహ్నవి అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. చదువుల తల్లి జాహ్నవికి శుభాకాంక్షలు తెలియజేశారు. మీ నాన్న లేనిలోటు ఎవ్వరూ పూడ్చలేనిదని, కానీ మీ వెనుక మేమంతా ఉన్నామని, నీకు ఎలాంటి ఇబ్బంది కలిగినా చేయందించడానికి మేము ఎల్లప్పుడు ముందుంటామని, సహాయ సహకారాలు అందజేస్తామని అనంత పాత్రికేయులు భరోసా ఇచ్చారు.

# విద్యుత్ కార్యాలయంలో అకస్మిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ శ్రీనివాసులు -అధికారులతో సమీక్ష సమావేశం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక విద్యుత్ కార్యాల యాన్ని గురువారం కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ శ్రీనివాసులు మొట్ట మొదటిగా పులివెందుల డివిజన్ కార్యాలయాన్ని అకస్మికంగా సందర్శించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాసులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద ఎస్సీ/ఎస్టీ వినియోగదారుల ఇళ్లపై ఏర్పాటు చేస్తున్న సౌర ప్రోజెక్టుల పనులు, విద్యుత్ సేవల పురోగతి, వేసవి కాలానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు, ప్రజలకు అందించే సేవల నాణ్యత వంటి అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో ఆయన విద్యుత్ శాఖ సంబంధిత అధికారులకు క్రింది సూచనలు , ఆదేశాలు జారీ చేశారు. పి యంసూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద ఎస్సీ/ఎస్టీ వినియోగ దారుల ఇళ్లపై ఏర్పాటు చేస్తున్న సౌర ప్రోజెక్టుల పనులను వేగవంతంగా, నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తిచేయాలి అని తెలిపారు. అలాగే నియోజకవర్గం ప్రజల విద్యుత్ సమస్యలపై అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, వారు ఎదుర్కొనే విద్యుత్ సమస్యలను త్వరితగ తిన పరిష్కరించాలనీ తెలిపారు. ముఖ్యంగా ఈ సంవత్సరం వేసవి కాలంలో నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం అవసరమైన ముందస్తు చర్యలను తప్పనిసరిగా తీసుకోవాలి అని తెలిపా రు. ప్రజల ఫిర్యాదులను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించి, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనీ ఎక్కడా కూడావిధి లైట్లు పగటి పూట వెలగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలనీ ఆయన సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గ్రామాల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించాలి అని తెలిపారు. పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాల యం ఆవరణ లో ఉన్న 33/11 కేవీ పులివెందుల వెస్ట్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు అధికారులకు తెలియజేశారు. అంతకు ముందుగా యూనియన్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి దుశాల్వతో సత్కరించి పూల బొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రసన్నాంజనేయులు, ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, డీఈఈలు, ఏఈలు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశీ - మధ్య కైలాసం పుష్పగిరి క్షేత్ర వైభవం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లాలో, కడప పట్టణానికి సుమారు 14 కిలోమీటర్ల దూరంలో పినాకిని (పెన్నా) నదీ తీరాన వెలసిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి. ఒకప్పుడు 108 ఆలయాలతో, నిత్య ధూపదీప నైవేద్యాలతో, సంగీత సాహిత్య కళా కేంద్రంగా విరాజిల్లిన ఈ ప్రాంతం నేడు తన ప్రాచీన శిల్పకళా వైభవంతో 'ఆంధ్ర హంపి'గా విరాజిల్లుతోంది.

**పంచనది సంగమం – మధ్య కైలాసం**
ఈ క్షేత్రం సమీపంలో పినాకిని,పాపాగ్ని, కుముద్వతి, వల్కల, మాండవి అనే ఉపనదులు పెన్నా నదిలో కలుస్తాయి. అందుకే దీనిని పంచ నదీ సంగమని పిలుస్తారు. ఉత్తర కైలాసమైన వారణాసికి, దక్షిణ కైలాసమైన చిదంబరానికి మధ్యలో ఉండటం వల్ల దీనికి 'మధ్య కైలాసమని' పేరు వచ్చింది. వైష్ణవులు దీనిని 'మధ్య అహోబిలమని' కొలుస్తారు. బ్రహ్మాండ పురాణంలో శ్రీశైలం, ఉజ్జయిని వంటి దివ్య క్షేత్రాలతో సమానంగా పుష్పగిరిని పేర్కొనడం దీని విశిష్టతకు నిదర్శనం.

**పుష్పగిరి: పేరు వెనుక పురాణ గాథలు**
పుష్పగిరి అనే పేరు రావడం వెనుక ఆసక్తికరమైన కథలు ప్రచారంలో ఉన్నాయి: అమృత కలశం – హనుమంతుని కొండ: గరుత్మంతుడు స్వర్గం నుండి అమృత కలశాన్ని తెస్తున్నప్పుడు ఇంద్రుడు అడ్డుకున్నాడు. ఆ పోరాటంలో కొన్ని అమృతపు చుక్కలు పినాకిని నదిలో పడ్డాయి. ఆ నీటిని తాగిన వారు యవ్వనవంతులుగా మారుతుండటంతో, సృష్టి క్రమానికి భంగం కలుగుతుందని నారద మహర్షి త్రిమూర్తులకు విన్నవించాడు. వాయుదేవుడు ఆ అమృత గుండాన్ని రాళ్లతో పూడ్చాలని ప్రయత్నించి విఫలం కాగా, చివరికి హనుమంతుడు ఒక పెద్ద కొండను తెచ్చి దానిపై వేశాడు. ఆ కొండ నీటిపై పుష్పంలా తేలడంతో, శివకేశవులు తమ పాదాలతో దానిని అదిమి పట్టి ఉంచారు. అలా ఆ ప్రాంతానికి 'పుష్పగిరి' అనే పేరు స్థిరపడింది. శ్రీరాముని పుష్పార్చన: రావణ సంహారం కోసం వెళ్తున్న శ్రీరాముడు ఇక్కడ వైద్యనాథ స్వామిని పూజించి, ఆ పూజా పుష్పాలను పెన్నా నదిలో విడిచాడు. ఆ పువ్వులన్నీ కలిసి ఒక గిరి (కొండ) వలె ఏర్పడింది. దీంతో దీనికి పుష్పగిరి అని పిలుస్తారని మరొక కథనం.

**శిల్పకళా వైభవం – చారిత్రక నేపథ్యం**
పుష్పగిరి చరిత్ర శక సంవత్సరం 3వ శతాబ్దం నుంచే ప్రారంభమైనట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్ష్వాకులు, పల్లవులు, చోళులు, రాష్ట్రకూటులు , విజయనగర రాజులు ఈ క్షేత్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చారిత్రక కథనం. ఇక్కడి ఆలయాలపై ఉన్న అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం పర్యాటకులను అబ్బురపరుస్తుంది. ప్రముఖంగా త్రికూటేశ్వర, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాల్లోని శిల్పాలు శిల్పుల ప్రతిభకు మచ్చుతునకలు.



**శ్రీ శంకరాచార్య పీఠం**
ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక శ్రీ శంకరాచార్య పీఠం ఇక్కడే ఉండటం విశేషం. ఆదిశంకరాచార్యులు స్వయంగా ఇక్కడ చంద్రమౌళీశ్వర లింగాన్ని పూజించారని, విద్యారణ్య స్వామి శ్రీచక్రాన్ని స్థాపించారని చెబుతారు. ఈ పీఠాధిపతులు నిరంతరం పర్యటిస్తూ ధర్మ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం ఇక్కడి ప్రత్యేక సంప్రదాయం.

**అస్థికలు మల్లెలుగా మారిన వేళ.....**
ఒక బ్రాహ్మణ కుమారుడు తన తండ్రి అస్థికలను కాశీలో కలపడానికి వెళ్తూ మార్గమధ్యంలో పుష్పగిరిలో ఆగారు. ఆయన స్నానం చేసి తరువాత వచ్చి చూడగా, అస్థికలు మల్లెపూలుగా మారి కనిపించాయి. ఈ క్షేత్ర మహిమను గుర్తించిన ఆయన ఆ పూలను అక్కడే నదిలో విడిచిపెట్టినట్లు పూర్వీకులు కథలుగా చెబుతారు. నేటికీ ఇక్కడ అస్థికలు నిమజ్జనం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తుల నమ్మకం.

**దర్శనీయ ఆలయాలు**
పుష్పగిరిలో పినాకిని నదికి ఇరువైపులా అనేక ఆలయాలు ఉన్నాయి: నదికి ఎడమవైపు ( కొండపై): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, లక్ష్మీదేవి, సంతాన మల్లేశ్వర, సాక్షి మల్లేశ్వర, ఆంజనేయ స్వామి ,రుద్రపాద ఆలయాలు. నదికి కుడివైపు (గ్రామంలో): వైద్యనాథ స్వామి, కామాక్షి దేవి, శ్రీ చక్రం, భీమ లింగేశ్వర, త్రికుటేశ్వర మరియు కమలేశ్వర ఆలయాలు.

**ఉత్సవాలు – రవాణా సౌకర్యాలు**
ప్రతి ఏటా చైత్ర బహుళ త్రయోదశి నుండి వైశాఖ శుద్ధ సప్తమి వరకు వైద్యనాథేశ్వర స్వామికి, లక్ష్మీ చెన్నకేశవ స్వామికి వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి 24 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 22వ తేదీ రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.

**ఎలా చేరుకోవాలి?**
హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు వంటి నగరాల నుండి వచ్చే వారు కడప రైల్వే స్టేషన్ లేదా బస్సు నిల్దానానికి చేరుకుని, అక్కడి నుండి ఆటోలు లేదా బస్సుల ద్వారా 14 కి.మీ దూరంలో ఉన్న పుష్పగిరిని సులభంగా చేరుకోవచ్చు.

రచన: బొల్లు రామమోహన్, పోరుమామిళ్ల , వైయస్సార్ కడప జిల్లా.

# కరువును జయించేందుకు ప్రకృతి సైన్యం సిద్ధం

ప్రజాభూమి,పులివెందుల



ఈ ఏడాది రానున్న కరువు వల్ల రైతులు పంటలను నష్ట పోకుండా వారికీ ప్రకృతి సిబ్బంది అండగా నిలిచేందుకు అవసరమైన కార్యక్రమం చేపట్టామని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పులివెందుల ఐజి కార్లలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 3 రోజులు పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐ సి ఆర్ పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎల్నినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణం గా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువును ఎదుర్కొం దుకు ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ఫ్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు. అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.ప్రకృతి వ్యవసాయం లో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి,ఉంటుందని,కొత్తగా సెలెక్ట్ అయిన కార్యకర్తలు బాగా నేర్చుకొని,సొంతం గా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిపిఎం వసంతకుమారి, నరసింహారెడ్డి, మేరీ, చంద్రమౌలేశ్వర్ రెడ్డి ట్రైనర్స్ భాస్కర్ రెడ్డి, ప్రతాప్, సునీల్, వీరనారాయణ, గంగిరెడ్డి, చంద్రమ్మ, నూర్జహాత్ , మాధవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి,పులివెందుల



అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని అగ్నిమాపక కేంద్రం అధికారి సునీల్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ముద్దనూరు రోడ్డు లోని జయమ్మ కాలనీలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రం అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు అగ్ని ప్రమాదముల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళలకు గ్యాస్ ప్రమాదములు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు,గ్యాస్ ప్రమాదములు జరిగినప్పుడు వాటి యొక్క నివారణ చర్యల గురించి వివరించారు. గృహములలో వంట గదిలో , అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో అగ్ని ప్రమాద నివారణ చర్యలు గురించి తెలిపారు. గ్యాస్ లీక్ అవుతున్నట్టు అను మానం వస్తే రెగ్యులేటర్ ఆపివేయాలి అని, అటు వంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్, ఆఫ్ చేయకూడదన్నారు. గ్యాస్ స్టవ్ లను నేలమట్ట మునకు వీలైనంత ఎత్తులో పెట్టి ఉపయోగించా లన్నారు . వంటగదిలో కిరోసిన్,డీజిల్, పెట్రోల్ అదనపు గ్యాస్ సిలిండర్ వంటివి ఉంచకూడదని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పుస్తకాల వితరణ

**పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ కు అందించిన ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి**

ప్రజాభూమి,పులివెందుల



నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వినూత్న నిర్ణయం తీసుకున్నారని ఆయన సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి అన్నారు. గురువారం పులివెందుల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొని గ్రూప్స్ పుస్తకాలు,లా,జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ కు అందజేశారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందుల వల్ల ఖరీదైన పుస్తకాలు కొను గోలు చేయలేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాలు సాధించి పులివెందుల పేరు నిలబెట్టా లని ఆమె కోరారు.కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సిబ్బంది, పలువురు నాయకులు పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

# కెజిబివిలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

ప్రజాభూమి, పులివెందుల




వేముల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో ఇంటర్మీడియట్ ఫలితా ల్లో విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మొత్తం 38 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, 35 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో 92 శాతం ఉత్తీర్ణ త నమోదైంది. ఈ విభాగంలో గోటూరు అక్షయ 410 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 39 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా,32 మంది ఉత్తీర్ణులయ్యా రు. దీంతో 82 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ విభాగంలో సోమిశెట్టి మంజు శ్రీ 970 మార్కులతో అత్యధిక మార్కులు సాధించింది. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ, వారి భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పార్టీ పదవుల భర్తీతో టీడీపీలో కొత్త ఉత్సాహం - గంజి సుబ్బరాయుడు



ప్రజాభూమి, సిద్దవటం: టీడీపీ జాతీయ, రాష్ట్ర స్థాయి కమిటీల నియామకంతో జిల్లాలోని పార్టీ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొందని టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికారిక ప్రతినిధి గంజి సుబ్బరాయుడు పేర్కొన్నారు. గురువారం ఎస్.కే.ఆర్ నగర్‌లోని తన నివాసంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి జాతీయ ఉపాధ్యాయులుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి మరియు బాలిశెట్టి హరి ప్రసాద్ లను నియమించడం, అదేవిధంగా రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి జోనల్ కోఆర్డినేటర్, సిద్దవటానికి చెందిన శనివారపు మోహన్ రెడ్డి కి రాష్ట్ర కార్యదర్శి వంటి కీలక పదవులు కట్టబెట్టడంపై సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఈ నియామకాలు కూటమి పార్టీ బలాన్ని గ్రామీణ స్థాయిలో మరింత పెంచుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే పల్లెల్లో సిసి రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని స్పష్టం చేశారు.

# టీడీపీలో పదవుల పండుగ.. కార్యకర్తల్లో నూతన ఉత్సాహం-కుప్పాల వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, సిద్దవటం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని సామాజిక వర్గాల ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సముచిత స్థానం కల్పిస్తుండటంతో తెలుగుదేశం పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొందని టీడీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు. సిద్దవటంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు టీడీపీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. సీనియర్ నేత హరి ప్రసాదును తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాదును పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, సామాజిక సమీకరణాలను పాటిస్తూ చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు పార్టీ బలోపేతానికి దోహదపడుతున్నాయన్నారు. పదవుల కేటాయింపుతో క్షేత్రస్థాయిలో నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారని, ఇదే ఊపుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కృష్ణ యాదవ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లు ఓకే

**డిలిమినేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం.**
**నరేంద్ర మోడీ ప్రతి విషయాన్ని బుల్డోజింగ్ ద్వారా అమలు చేయాలనుకోవడం దురదృష్టకరం–కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి**

ప్రజా భూమి, కడప సిటీ:



చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో గురువారం నుండి మూడు రోజులపాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటిస్తుంది. కానీ డీలిమిటేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది. ఈ దేశంలో కీలక నిర్ణయాలను సామరస్య పూర్వకంగా, సంప్రదింపులతో తీసుకునే అవకాశాలు లేవా? ప్రతి నిర్ణయాన్ని బుల్డోజింగ్ ద్వారా అమలు చేయాలని కోవడం సరైనది కాదు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలు మహిళా రిజర్వేషన్ తో ముడిపెట్టారు. లోక్సభ సభ్యుల సంఖ్యను 549 నుంచి 816 పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగి ఉన్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విజన తప్పనిసరని పేర్కొన్నారు.డీలిమిటేషన్ జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ఆర్థిక భవిష్యత్తుకు ప్రమాదమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తగిన తగిన విధంగా స్పందించాలని కోరారు.రాజ్యాంగబద్ధంగా సంప్రదింపులు లేకుండా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రక్రియను జనాభా ప్రాతిపదికన మాత్రమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.లేకుంటే రాష్ట్ర రాజకీయ బలం ఆర్థిక అవకాశాలు ఘోరంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ ప్రాధాన్య విషయం కాదని రాష్ట్ర ఆస్తిత్వానికి సంబంధించిన విషయమని ఆమె అన్నారు.

# కడప నగర డివిజన్ ఇన్‌-చార్జ్‌ల కోసం భారీగా దరఖాస్తులు -- కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ
## కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య

ప్రజా భూమి, కడప సిటీ:



కడప నగరంలో డివిజన్ ఇన్చార్జ్ పదవుల కోసం అభ్యర్థులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తరలివస్తున్నారని కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య తెలిపారు. పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం, ఆదరణకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.కడపనగరంలోని డివిజన్ ఇన్చార్జ్ పదవుల కోసం ఆశావహులు తమ దరఖాస్తులను బండి జకరయ్య కు సమర్పించారు. ఇప్పటివరకు చాలా డివిజన్లకు ఇన్చార్జ్‌లు ఎంపిక కాగా, ఇంకా 12, 15, 16, 17, 18, 24, 25, 26, 35, 48, 50 డివిజన్లలో నియామకాలు చేపట్టాల్సి ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యం, జాతీయత, లౌకికత, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడుతూ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విలువలను నమ్మి యువత, నాయకులు పెద్దఎత్తున పార్టీలో చేరుతూ సేవ చేసేందుకు ముందుకు వస్తుండటంఆనందదాయకమని అన్నారు.మరింత ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను ఆఫీస్ ఇన్చార్జ్ బి. సుధాకర్ వద్ద సమర్పించగలరు సెల్ నెం. 8106112679.ఈ కార్యక్రమంలో ఎ.ఐ.సి.సి. సమన్వయకర్త అబ్దుల్ సత్తార్, ఎ.పి.సి.సి. మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కమాల్ బాషా, సయ్యద్ ఖజా మొయినుద్దీన్ ,ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, గంగయ్య, రఫీక్ ఖాన్ ఎన్.ఆర్.ఐ., ఆసిఫ్ ఖాన్, పి. నసీర్ఖాన్,మామిళ్లనరసింహులు,పాన్ వాలా పి.మహమ్మద్ అక్రంతదితరులుపాల్గొన్నారు.

# కడప మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జనగణ పై శిక్షణ - మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర

ప్రజా భూమి, కడప సిటీ:



జనగణన--2027లో భాగంగా ఫేజ్--1హౌస్ లిస్టింగ్, హౌసిం గ్ సెన్సస్‌కు సంబంధించిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణకార్యక్రమం గాంధీనగర్ హై స్కూల్‌లో ఈ రోజు ప్రారం భించబడింది.ఈశిక్షణలోబ్యాచ్ నం. 6 నుండి 10 వరకు ఉన్న ఎన్యూమరేటర్లు, సూప ర్వైజర్లకు శిక్షణఇవ్వ బడుతోంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ కమిషనర్ కె. రాకేష్ చంద్ర, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ వెంకటపతి హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.వారు మాట్లా డుతూ, జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి అత్యంత కీల కమైనదని,ప్రతిఎన్యూమరేటర్,సూపర్వైజర్ తమ బాధ్యత లనునిబద్ధతతో నిర్వర్తిం చాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణప్రణాళిక విభాగంఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపల్లి వాటర్ పంప్ హౌస్ ఆకస్మిక తనిఖీ - మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర

ప్రజా భూమి,కడప సిటీ:



కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు మార్నింగ్ విజిట్‌లో భాగంగా కడప శివారులోని రామన్నపల్లి పంపింగ్ హౌస్ కేంద్రం,వాటర్ గంటి పంపింగ్ హౌస్కేంద్రాలనుసందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో నిర్వహిస్తున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలి 0చారు.ఈ సందర్భంగా ఆయ న నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరానిరంతరాయంగా కొనసాగించేలా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో డి.ఈ. మణిగోపాల్, ఇంజనీరి శీగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాజుపాలెం ఆటో ప్రమాదం: చికిత్స పొందుతూ కూలీ మృతి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా బి.కోడూరు మండలం రాజుపాలెం గ్రామ సమీపంలో కూలీలతో వెళ్తున్న ఆటో బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్రంగా గాయపడిన మహిళ మృతి చెందింది. పోరుమామిళ్ల పట్టణంలోని గిరినగర్ కాలనీకి చెందిన కూలీలు పని ముగించుకుని ఆటోలో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో పలువురు కూలీలకు స్వల్ప గాయాలు కాగా, పొట్టిపోగు జసింతమ్మ (52)కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జసింతమ్మ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గిరినగర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# జిల్లాలో సెన్సస్ ఆపరేషన్స్‌కు పూర్తి స్థాయి సిద్ధత -- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ

- జిల్లా మొత్తం 42 చార్జ్‌లుగా విభజించి సమగ్ర వ్యవస్థ ఏర్పాటు
- సిబ్బందికి బహుళ దశల్లో శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి
- 100% ఆన్‌లైన్ సెన్సస్ విధానం, మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ
- మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (ఏప్రిల్ 16--30) అమలు -- ప్రజలకు

సులభమైన విధానం ద్వారా నమోదు అవకాశం - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,లితిరుపతి,



జిల్లాలో జరగబోయే 2026 -2027 సెన్సస్ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక జిలా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2026 -2027 సెన్సస్ కార్యక్రమంపై డీ ఆర్ ఓ నరసింహులు, మీడియా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 2026-27 సెన్సస్ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర స్థాయిలో సెన్సస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు చార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారన్నారు. జిల్లాను మొత్తం 42 చార్జ్‌లుగా విభజించినట్లు, ఇందులో 36 మండలాలు, 5 మున్సిపాలిటీలు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రత్యేక చార్జ్‌గా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి చార్జ్‌ను హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌గా విభజించి, ప్రతి బ్లాక్‌కు ఎన్యూమరేటర్లు, వారి పర్యవేక్షణకు సూపర్వైజర్లు నియమించబడినట్లు తెలిపారు. సెన్సస్ నిర్వహణకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలో చార్జ్ ఆఫీసర్లకు మూడు రోజులపాటు సమగ్ర శిక్షణ, హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు చెప్పారు. అదనంగా మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లు గుర్తించి, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు దశల వారీగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి ఎన్యూమరేటర్లకు తుది దశ శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈసారి సెన్సస్ ప్రత్యేకతగా 100% ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం ముఖ్యాంశమని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ జరుగుతుందని, దీని వలన సమయం ఆదా కావడంతో పాటు డేటా సేకరణ ఖచ్చితత్వం పెరుగుతుందని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ విధానం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేయాలని కోరారు. మే 1 నుండి హౌస్ లిస్టింగ్ దశ ప్రారంభమవుతుందని, ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 2027లో జనాభా లెక్కింపు రెండో దశగా నిర్వహించబడుతుందని చెప్పారు. సెన్సస్ ద్వారా సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఈ డేటాను ఎటువంటి సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయరని స్పష్టం చేశారు. సెన్సస్ డేటా ప్రభుత్వానికి విధానాల రూపకల్పనలో మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా నిజమైన వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ప్రజలకు సెన్సస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మీడియా సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు.సుమారు 15 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్న ఈ సెన్సస్‌ను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అందరి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి రూ. 5 లక్షలు జీవన సురక్ష బీమా చెక్కు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం.




రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లెక్కల రామ్మూర్తి భార్య లెక్కల శశికళకు ఎస్ జి బి సురక్ష బీమా రూ. 5 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. బుధవారం కుప్పం బాదూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీసన్ మేనేజర్ కామేశ్వరరావు, కుప్పం బాదూరు బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, యూనివర్సల్ సోంపో బీమా ప్రతినిధి హేమాద్రిలు నామినీకి బీమా చెక్కును అందజేశారు. గతంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్, యూనివర్సల్ సోంపో బీమా కంపెనీల ఒప్పందం మేరకు ఖాతాదారుల నుండి ఎస్ జి బి సురక్ష బీమా ను లెక్కల రామ్మూర్తిచే చేయించారు . ఎస్ జి బి సురక్ష పాలసీదారుడైన లెక్కలు రామ్మూర్తి పాలసముద్రం వద్ద 13/5 /2025 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాద బీమా మృతుని కుటుంబాన్నికి ఆర్థిక భరోసాను కల్పించడమే కాకుండా ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయపడిందని అన్నారు. ప్రతి ఒక్కరికి భీమానే..... ఒక ధీమా అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, అటల్ పింఛన్ యోజన పథకాలలో బీమా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రజలు భాగస్వాములు కండి

**- తహాశీల్దార్ యు. మధుసూదన్ రావు**

**జనగణన పై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల శిక్షణ.**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వికాసం కోసం నిర్వహిస్తున్న జనాభా గణనలో ప్రజలు భాగస్వాములు కావాలని తహాశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో జనగణన పై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కుటుంబంలో విద్య వంతులైన వ్యక్తులు మీ కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలను ఎస్ ఈ, సెన్సెస్, జి ఓ వి, ఇన్. వెబ్సైట్లో స్వీయ జనగణన కూడా చేసుకొని ఐడి నెంబర్ను ఎన్యూమరేటర్లుకు అందజేయాలన్నారు. జన గణనపై ఏవైనా అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1855 నంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఫీల్డ్ ట్రైనర్ లు పివిఎస్ ఎన్ రాజు, బి గుర్రప్పలు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మొదట ఇండ్లగణన, స్వీయ జనగణన ఎలా చేయాలన్న దానిపై సమర్థవంతమైన శిక్షణ ఇచ్చారు. జనాభా గణనకు గ్రామాలలో ప్రజలు సహకరించాలని ఏ ఎస్ ఓ డి చంద్రకళ కోరారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమానికి 40 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు హాజరైనట్లు ఆమె తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు ఎం. అన్వర్ భాష, అమృత, డిప్యూటీ ఎంపీడీవో ( స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్) తేజోవతి, డి చంద్రకళ, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం






గ్రామాలలో రైతుల భూముల రిసర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. బుధవారం రెవెన్యూ అధికారులు సి కె పల్లి లో భూ రీ సర్వే పై గ్రామసభ, భూ రీ సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాలుగో విడత రీ సర్వే చేసే గ్రామాలలో రైతులందరికీ ముందస్తుగా నోటీసులు అందజేసి భూముల రీసర్వే చేయాలని కోరారు. రైతులకు భూమి సరిహద్దులు, విస్తీర్ణాన్ని సక్రమంగా కొలిసి చూపించాలన్నారు. గ్రామాలలో ప్రభుత్వ భూములు, గుట్ట, కాలవ, వంక పరంబోకు స్థ స్థలాలను గుర్తించాలన్నారు. గ్రామాలలో రైతులు కూడా భూ రీసర్వే కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ప్రత్యేక అధికారి వి మార్కండేయ నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ అమృత, మండల డిప్యూటీ సర్వేయర్ తరుణ్, వీఆర్వో వెంకటరమణ, గ్రామ సర్వేయర్లు, వీఆర్ఏ బాల, రైతులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

### కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గూడూరు విద్యాశాఖ అధికారులు పిల్లల్లో ఉండే విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కౌన్ బనేగా ఛాంపియన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పిల్లలు ఓటమిని ఛాలెంజ్గా తీసుకొని మరల గెలుపొందేందుకు కష్టపడాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కౌన్ బనేగా ఛాంపియన్ క్విజ్ పోటీల మెగా ఫైనల్స్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి పోటీల్లో పాల్గొని పలు ప్రశ్నలకు సమాధానాలు తెలియజేసి ఎమ్మెల్యే అందరిని ఉత్సాహపరిచారు విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గూడూరు విద్యాశాఖ అధికారులు మండల స్థాయిలో కౌన్ బనేగా ఛాంపియన్ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు దీనివల్ల పిల్లల్లో ఉండే విజ్ఞానం పెరుగుతుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిన విధంగా గెలిచిన వెంటనే టీచర్ పోస్టులు భర్తీ చేశారని గుర్తు చేశారు ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థుల ఉపయోగించుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సంపత్ కుమార్ ,ఎంఈఓ కాంచన ,దశరథ రామిరెడ్డి ,పవన్ కుమార్ పెంచలయ్య ,సురేంద్ర,నాగరాజు, చెంచురామయ్య ,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- డ్రాప్ ఔట్ లేకుండా చూడడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యాసనం
- నాణ్యమైన విద్య ను అందించే దిశగా కృషి చేయాలిలి
- మంచి పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- జిల్లాలో ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి : జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్

ప్రజా భూమీ ప్రతినిధి,తిరుపతి,






విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ.. జిల్లాలో విద్యాశాఖ మంచి కార్యక్రమాలతో ముందుకెళుతుందని డ్రాప్ ఔట్ లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యాసనం అందించేలా ఉపాధ్యాయులందరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని ఆడిటోరియం నందు మన సంకల్పం విద్యా ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, ఫౌండేషనల్ లెటర్స్ న్యూమరసి, ఆర్వో ప్లాంట్ నిర్వహణ పై జిల్లాలోని హెచ్ఎం లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యసనం తో పాటు జిల్లాలో విద్యా శాఖమంచి కార్యక్రమాలలో ముందుకెళుతుందన్నారు. గౌరవ మంత్రివర్యులు ఎప్పటికప్పుడు విద్యాశాఖ పై అనేక సూచనలు ఇస్తున్నారని డ్రాప్ ఔట్ లేకుండా చూడడంతో పాటు నాణ్యమైన విద్య అభ్యసన అందించేది దిశగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో డ్రాప్ అవుట్స్ ఉన్న సుమారుగా 7,500 మంది ఉన్నారు వాళ్ళు చదువుకు దూరమై రేపు ఏమవుతారు అనేది ఉపాధ్యాయులు ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న అమ్మాయిలు జిల్లాలో 20, 23 శాతం మంది ఉన్నారని శిశు సంక్షేమ శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలు కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటే ఇలాంటి బాల్య వివాహాలను జరగకుండా చూడవచ్చు అన్నారు. పాఠశాలకు ప్రారంభానికి ఇంకా సమయం ఉంది కనుక బడి వీడు పిల్లలను బడిలో చేర్పించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులందరూ భారంగా కాకుండా బాధ్యతగా తీసుకొని విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలనే తెలిపారు. జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో జరిగిన పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చాయని, రాబోయే సంవత్సరంలో కూడా జిల్లాను ముందంజలో ఉంచాలని తెలిపారు. నాణ్యమైన విద్యాభ్యాసంలో లో మాథ్స్ సైన్స్ వంటి సబ్జెక్టుల్లో విద్యార్థులలో ప్రేరణ కల్పించాలని అప్పుడే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు .విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీయడం ద్వారా మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బయటికి వెళ్లిన తర్వాత కూడా వాళ్ళు కాన్ఫిడెంట్ గా మేము బతకగలము అనే నమ్మకాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మంచి నైపుణ్యాలు విద్యార్థులకు ఇవ్వడం వలన మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారు అవుతామని అన్నారు. మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ఒక ఉపాధ్యాయుడు వల్లే సాధ్యమవుతుందని అన్నారు. కావున ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలనే తెలిపారు. జిల్లాలో వెనుకబడి ఉన్న మండలాలలో కూడా మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాలైన కార్యక్రమాలు అమల్లో భాగంగా అపార ఐడి నమోదు, పరీక్ష పే చర్చ, రిజిస్ట్రేషన్ స్కూల్స్ రిస్ట్రక్చర్ మెగా పీటిఎం, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి విజయవాడ తీసుకువెళ్లే విషయంలో దాదాపు 3000 మందిని ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అన్ని కార్యక్రమాల్లో కూడా మన గౌరవ కలెక్టర్ గారి యొక్క ఆదేశాలు, సూచనల మేరకు మనం చేస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో, రెండో స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరం 2026-27 విద్యా సంవత్సరానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలి అనే పట్టుదలతో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ కు సంబంధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డులు పెట్టేలా ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలన్నారు. గ్రామ స్థాయి వార్డు స్థాయిలో ఎన్విరాన్మెంట్ డ్రైవ్ పై డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని తెలిపారు. ప్రతి పిల్లవాడు కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఈ విద్యా సంవత్సరం మనం యాక్షన్ ప్లాన్ తీసుకోవాలి అని అన్నారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి వాళ్ళందరూ కూడా బడిలో చేరేలా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ లు సహకారం కూడా ఉండాలన్నారు. అందులో భాగంగానే మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సింగిల్ టీచర్ లను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. మీకు దగ్గరలో ఉన్న ప్రతి పాఠశాలలో కూడా ఎన్రోల్మెంట్ అయ్యేలా మౌత్ పబ్లిసిటీ ద్వారా తెలిసేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాల 'నో చైల్డ్ లెఫ్ట్ బిహైండ్' అనే లక్ష్యంతో పని చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్స్ అందిస్తున్నామని ఆ కిట్స్ లో యూనిఫామ్, బుక్స్, సాక్స్ అదేవిధంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అన్ని రకాల స్టేషనరీ ఐటమ్స్ తో సహా బ్యాగులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ గారు మన విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులందరూ కూడా ముఖ్యంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ వంటి విషయాలపై ప్రాధాన్యత తీసుకొని మన జిల్లాను రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలబెట్టేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగణన 2027 స్వీయ గణనలో భాగంగా జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ తో కలిసి స్వీయ గణనఎలా నమోదు చేయాలి అనే విషయంపై ఉపాధ్యాయులందరికీ విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సి ఎం ఓ సురేష్ బాబు, ఎంఈఓలు, డిప్యూటీఈవోలు, జిల్లాలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సభలలో 33 % మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ కి మద్దతుగా ర్యాలీ

**ప్రజ్ఞశ్రీ, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు.**

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



దశాబ్దాల కాలం నుండి వేచి చూస్తున్న మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్లు కల్పించి వారి యొక్క ప్రాముఖ్యతను, అభివృద్ధిని కాంక్షిస్తూ ఉభయ పార్లమెంటు సభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెడుతున్న సందర్భంగా నరేంద్ర మోడీ గారికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి పట్టణంలోని బేరి వారి మండపం నుండి నాలుగు వీధులలో నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు, ఎన్డీఏ కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఈ దేశంలో మహిళలు అన్ని రంగాలలో మగ వారితో పోటీ పడుతూ బలమైన నారీశక్తిగా ఎదుగుతున్న సందర్భంలో ఎన్నో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా చట్టసభలలో మహిళలకు 33 % రిజర్వేషన్ బిల్లును తీసుకొస్తున్న సందర్భంగా వారికి మద్దతుగా మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కండ్రిగ ఉమ, చాగణం శైలజ, ఉమా సింగ్, అంకమ్మ, మహిళలు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జయమ్మ పార్థదేహానికి నివాళులర్పించిన -:సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి గారి మాతృమూర్తి జయమ్మ గారు ఈరోజు ఆకస్మికమరణం . ఈ విషాదకర సంఘటన పార్టీ కార్యకర్తలను, స్థానిక ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ సందర్భంగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి గారు స్వయంగా వచ్చి, రొడ్డ గోపి గారిని పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే మరణించిన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇక నియోజకవర్గానికి చెందిన సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, గోపి గారి కుటుంబానికి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, గోపి గారు పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, సేవా భావం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఈ విషాద సమయంలో పార్టీ మొత్తం ఆయనకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తులసిరాజాన్ నియోజకవర్గ కార్యదర్శి జనమల గురవయ్య రూరల్ మండలం కార్యదర్శి మించళ్ళ శివకుమార్ ,తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు,బెన్ కండ్రిగ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, మునిసిపల్ వర్కర్ యూనియన్ నాయకులు హరి ,మెడికల్ ఎంప్లాయిల్స్ యూనియన్ జిల్లా నాయకులు మహేంద్ర తదితరులు పాల్గొని మరణించిన ఆత్మకు నివాళులు అర్పించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శుక్రవారం 17 ఏప్రిల్ 2026

# అమర రాజా విద్యాలయం, కరకంబాడి -- సీబీఎస్ఈ 10వ తరగతిలో 100% ఉత్తీర్ణతతో ఘన విజయం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం, కరకంబాడిలోని అమర రాజా విద్యాలయం 2026 ఏప్రిల్ 15న ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు ఫలితాల్లో విశేష ప్రతిభను ప్రదర్శించి 100% ఉత్తీర్ణతను నమోదు చేసి మరోసారి తన విద్యా ప్రమాణాలను చాటుకుంది. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల సమర్థవంతమైన విద్యా విధానం ఈ విజయానికి కీలక పాత్ర పోషించాయి. ఈ ఫలితాలు పాఠశాల నిరంతర నాణ్యమైన విద్యకు నిదర్శనంగా నిలిచాయి.


Galla Heshitha 460/500


C Dilli Srinivas 466/500


Chintakona Liteesh 464/500


Rangani Varshan Naidu 468/500


T Gnana Sree 466/500


G Vernica 474/500

మొదటి స్థానం:
జి. వెర్నిక -- 474/500
రెండవ స్థానం:
ఆర్. వర్షన్ నాయుడు -- 468/500
మూడవ స్థానం (సమాన మార్కులతో):
టి. జ్ఞానశ్రీ -- 466/500
సి. దిల్లి శ్రీనివాస్ -- 466/500
నాలుగవ స్థానం:
సి. లితీష్ -- 464/500
ఐదవ స్థానం:
జి. హేషిత -- 460/500
ప్రత్యేక ప్రతిభ: కలిగిన విద్యార్థులు
సి. దిల్లి శ్రీనివాస్ సైన్స్ సబ్జెక్టులో100కి 100 మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభను చాటుకున్నారు. ఎం. నిత్యశ్రీ తెలుగు సబ్జెక్టులో 100కి 100 మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా అమర రాజా ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు, రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గ్లోరి దేవప్రియ మరియు ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థులను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు,తమ పిల్లల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

# గ్యాస్ సిలిండర్ వాడకంలో భద్రత అత్యంత ముఖ్యం

### అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



గ్యాస్ సిలిండర్ వాడకంలో భద్రత అత్యంత ముఖ్యమని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా గురువారం స్థానిక నేతాజీ రోడ్లో వివిన్ పరమ శివం అపార్ట్మెంట్స్ గృహిణిలకు గ్యాస్ సిలిండర్ వాడకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య మాట్లాడుతూ వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేసుకోవాలన్నారు.ఒకవేళ గ్యాస్ వాసన వస్తే కిటికీలు తెరవాలన్నారు.సిలిండర్లో గ్యాస్ ఎంత ఉందో తెలుసుకోవడానికి తడి గుడ్డను సిలిండర్ చుట్టూ చుట్టి 2 నిమిషాల తర్వాత పరిశీలిస్తే ఎండిపోయిన భాగం గ్యాస్ స్థాయిని సూచిస్తుంది అన్నారు. సిలిండర్ మార్చినప్పుడు సబ్బు నీటితో లీకేజ్ ఉందేమో చూసుకోవాలన్నారు.సిలిండర్ను ఎల్లప్పుడూ నిటారుగా చల్లని గాలి ఆడే ప్రదేశంలో ఉంచాలన్నారు.నీలం రంగు మంట ఉంటే గ్యాస్ బాగున్నట్లు, పసుపు రంగు ఉంటే గ్యాస్ అయిపోవచ్చని తెలుసుకోవాలన్నారు. వంట పాత్రలపై మూత పెట్టడం,పొడి గిన్నెలను వాడటం ద్వారా గ్యాస్ ఆదా చేసుకోవచ్చని ఆయన వివరించారు.గ్యాస్ వాసన వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆపి కిటికీలు, తలుపులు తెరిచి ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ చేయకూడదన్నారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన శత చండీ మహా యజ్ఞం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం లోని శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల వైభవంగా నిర్వహించిన శతచండీ మహా యజ్ఞం గురువారం పూర్ణ హుతితో ముగిసింది. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రారంభమైన శ్రీ శత చండి మహా యజ్ఞం మూడవరోజు గురువారం ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ దంపతుల చేతులు మీదుగా మహా పూర్ణాహుతి యజ్ఞంలో సమర్పించారు. మూడవరోజు గురువారం ఉదయం శత చండి మహా యజ్ఞం, పూర్ణాహుతి, మహా మంగళ హారతి, ఆశీర్వాదం నిర్వహించారు. ఈ చండీయాగంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే దేవి మహత్యం పారాయణాలతో, వేదమంత్రోచనాలతో చండీయాగం జరుగుతుందో అక్కడ సకల అరిష్టాలు గ్రహ దోషాలు తొలగిపోయి అపారమైన దైవ శక్తి ఆవహిస్తుందని తెలిపారు. అటువంటి మహాయాగం ఈ ప్రాంతంలో జరగడం ఎంతో సంతోష కారణమన్నారు. ఈ మహా యజ్ఞంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులందరికీ అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి, గూడూరు,

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం నాడు నెల్లూరు జిల్లా గూడూరు అగ్నిమాపక కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మరియు అపార్ట్మెంట్లలో ఫైర్ సేఫ్టీ డెమో నిర్వహించారు. ?ఈ సందర్భంగా వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని అగ్నిమాపక, రెస్క్యూ పరికరాలు పనిచేసే విధానాన్ని సిబ్బంది విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై కరపత్రాలను పంపిణీ చేసి, కేంద్రం నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

అపార్ట్మెంట్లలో ఫైర్ సేఫ్టీ సూచనలు : పట్టణంలోని కెఎంకె అపార్ట్మెంట్, సాయి రామ్ అపార్ట్మెంట్, మరియు పార్క్ అవెన్యూ అపార్ట్మెంట్లలో అగ్నిమాపక శాఖ కేంద్రాధికారి డి.వి.రమణయ్య నివాసితులకు అగ్ని భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమైన సూచనలు చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో పొరపాటున కూడా లిఫ్ట్ను ఉపయోగించకూడదని, మెట్ల మార్గం ద్వారానే సురక్షితంగా కిందికి రావాలని సూచించారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ప్రాథమిక దశలోనే గుర్తించి, అందుబాటులో ఉన్న డిసిపి (పొడి రసాయన అగ్నిమాపక యంత్రం ) ఉపయోగించి మంటలను అదుపు చేయవచ్చన్నారు. గ్యాస్ లీక్ అయినప్పుడు భయపడకుండా రెగ్యులేటర్ను ఆపివేయాలని, ఎటువంటి ఎలక్ట్రికల్ స్విచ్లను ఆన్ లేదా ఆఫ్ చేయకూడదని హెచ్చరించారు. బయటకు వచ్చే మార్గం లేనప్పుడు సెల్లార్ నుండి రోప్ ద్వారా గానీ లేదా గట్టి చీరలను ముడివేసి జాగ్రత్తగా కిందకు దిగవచ్చని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేసుకోవాలని, ప్రమాదాన్ని తొలి దశలోనే గుర్తిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం అపార్ట్మెంట్ నివాసితులకు అగ్నిమాపక పరికరాలను ఎలా వాడాలో ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ అధికారులు విజయ్ కుమార్, ప్రదీప్, శ్రీహరి, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక మాధ్యమాల్లో తిరుమలలో దర్శనాలు, గదుల పేరుతో భక్తులను మోసగిస్తున్నవారిపై కఠిన చర్యలు

### భక్తులకు టీటీడీ విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.



తిరుపతి ఇటీవల కాలంలో తిరుమలలో దర్శనాలు, గదులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో భక్తులను నమ్మబలికి మోసగించి డబ్బులు వసూలు చేస్తున్న విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా నిన్న టీటీడీ విజిలెన్స్ వారి సహకారంతో, పోలీసుల సమన్వయంతో సోషియల్ మీడియాలో "శ్రావణ్ కళ తిరుమల, తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం" ఐడీతో భక్తులను మోసగిస్తున్న చిత్తూరుజిల్లా పెనుమూరుకు చెందిన కామసాని పవన్ కుమార్ అలియాస్ నాగరాజు, బోడిరెడ్డి చెన్నకేశవులు అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించడం జరిగేలా చేయడం జరిగింది. ఇటీవల సోషియల్ మీడియాలో భక్తులను మోసగిస్తున్న ఉందంతాల దృష్ట్యా భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. టీటీడీ అధికారిక మాధ్యమాల ద్వారానే దర్శనాలు, గదులు బుక్ చేసుకోవాలని భక్తులను కోరడమైనది. ఎవరైనా తిరుమలలో దర్శనాలు, గదులు తీసి ఇస్తా అని చెపితే నమ్మద్దు అని తెలిజేస్తున్నాం

# డ్రంక్ - డ్రైవ్పై కఠిన చర్యలు -- నిందితుడికి 5 రోజుల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా

ప్రజాభూమి తిరుపతి 15:



తిరుపతి జిల్లా గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ - డ్రైవ్ కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనం నడిపిన నిందితుడు అభినవ్ కుమార్ సింగ్ (32), తన తప్పును కోర్టు ముందు ఒప్పుకున్నాడు. కేసు వివరాల ప్రకారం, మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 185(ఖ) కింద నేరాన్ని నిర్ధారించిన కోర్టు, దీనీూా సెక్షన్ 275 ప్రకారం నిందితుడిని దోషిగా తేల్చింది. దీనికి అనుగుణంగా 16.04.2026 నుండి 20.04.2026 వరకు 5 రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. నిందితుడు బీహార్ రాష్ట్రం, రోహ్తాస్ జిల్లా, అతిమి మండలం, పోఖరాహా గ్రామానికి చెందినవాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని తెలిపారు. డ్రంక్ ఒ డ్రైవ్పై జీరో టోలరెన్స్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటూ, కోర్టుల ద్వారా శిక్షలు విధించేలా చర్యలు కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకూడదని ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, యువత ప్రత్యేకంగా బాధ్యతతో వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసులు నిరంతరం డ్రంక్ ఒ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటీవల వరుసగా రెండు రోజుల పాటు ఇద్దరు నిందితులకు జైలు శిక్షలు విధించబడినట్లు వెల్లడించారు.

# పల్లంపేట అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిని వసంత భాయి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు: రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఏర్పేడు మండలం పల్లంపేట అంగన్వాడీ కేంద్రంలో జిల్లా అధికారి వసంత భాయ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల హాజరు పౌష్టికాహారం పంపిణీ పరిశీలించారు 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని తల్లులతో సమావేశం నిర్వహించి పిల్లలు మొదటి ఆరు సంవత్సరాల వరకు పెరుగుదల ఎక్కువ ఉంటుందని గర్భిణీ స్త్రీ ఈ సమయంలో ఆహారం సక్రమంగా తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు తీసుకునే ఆహారం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, జంక్ ఫుడ్ ఆహారం పిల్లలకు ఇవ్వరాదని పిల్లలకు మొబైల్ టీవీలు చూడకుండా చూసుకోవాలని తెలిపారు గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు ఆకుకూరలు కాయగూరలు పండ్లు సమీకృత ఆహారం తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రేణిగుంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి నోడల్ ఆఫీసర్ వాసంతి సూపర్వైజర్ రత్నమ్మ అంగన్వాడి కార్యకర్తలు రాజేశ్వరి సునీత గర్భిణీ స్త్రీలు తల్లిదండ్రులు సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా వ్యవస్థలో భద్రతా ప్రమాణాలపై టీటీడీ సిబ్బందికి అవగాహనా కార్యక్రమం

ప్రజా భూమి తిరుపతి

విద్యుత్ సరఫరా వ్యవస్థలో భద్రతా ప్రమాణాలు మరియు అగ్ని ప్రమాదాల నివారణపై టీటీడీ విద్యుత్ విభాగం సిబ్బందికి గురువారం తిరుమలలోని ఎస్వీ మ్యూజియం ఆడిటోరియంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ మాజీ సీఎండీ జె.పద్మ జనార్ధన్ రెడ్డి సిబ్బందికి ఎలక్ట్రికల్ ఇన్స్టాలేషన్, మెయింటెనెన్స్, ముందస్తు జాగ్రత్త చర్యలు వంటి పలు టెక్నికల్ అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం టీటీడీ ఏడీఎఫ్ఓ పి.అనిల్ కుమార్ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ డీఈ చంద్ర శేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి వాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేతబి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ.. వామపక్షాలు పార్టీలు నిరసన!

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.



గ్రామ పెద్దలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటుకు రైల్వే అధికారులు ఆదేశాలు ఇవ్వాలి. ఏప్రిల్ 19న రైల్వే బ్రిడ్జి కింద "శ్రమదానం" చేసి ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం చూపిస్తాం.బి వామపక్ష పార్టీలు కలసి ఉమ్మడి ప్రకటన చేశారు. రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కారణంగా తాత్కాలికంగా రోడ్డు మార్గాన్ని మూసివేయడంతో గురువారం ఉదయం 10 గంటలకు వామపక్షాలు సిపిఎం, సిపిఐ పార్టీలు, వైసిపి నేతలు కలిసి రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేసిన రోడ్డుపై రైల్వే అధికారులు, ఆర్డీవో అధికారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ.. నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రేణిగుంట ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వై.యస్ మణి, కార్తీక్,వైసిపి పార్టీ నేత ప్రభాకర్ మాట్లాడుతూ.. రేణిగుంట ప్రజలకు, స్కూటర్, ఆటో కారు, చిన్న అంబులెన్స్ వాహనాలు అత్యవసరంగా వెళ్లి రావడానికి, రేణిగుంట గ్రామ పెద్దలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయం రోడ్డు మార్గంను రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆదేశాలు ఇచ్చి ,తాత్కాలిక రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని లేదంటే ఏప్రిల్ 19 తేదీ ఆదివారం నాడు ఉత్తరం దిక్కు వైపు ఉన్న రైల్వే ఐదు కన్నాల వారధిబ్రిడ్జి కింద, "శ్రమదానం కార్యక్రమం" చేపట్టి రేణిగుంట ప్రజలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం చూపిస్తాం అని వామపక్ష పార్టీలు నేతలు రైల్వే అధికారులను, రెవెన్యూ ఉన్నతాధికారులను ఈ నిరసన ద్వారా హెచ్చరించారు. వారపు సంత పేరుతో.. రేణిగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న టిఫిన్ అంగళ్ల ను, చిరు వ్యాపారాలను, స్థానికుల వాహనాలను ఖాళీ చేయాలని అధికార పార్టీ ఆదేశాలు మేరకు ,గ్రామపంచాయతీ అధికారులు, పోలీసు వారు అత్యుత్సాహం ప్రదర్శించడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామ సర్పంచి నగేష్, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జాన్, సిపిఎం పార్టీ నేతలు హరినాథ్, వెంకటరమణ, సత్య శ్రీ, రాజశేఖర్, సిపిఐ పార్టీ నేతలు వైఎస్ మణి, సిఐటియు నేత సెల్వరాజ్, ఏఐటీయూసీ నేత కార్తీక్, సెల్వం, భాను, దాము, చంద్ర, పెంచలయ్య ,రమేష్ తదితరులు ఈ నిరసన లో పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

**- ఓపెన్ డ్రింకింగ్ / ఓపెన్ బూసింగ్పై కఠిన చర్యలు.**
**- అసాంఘిక కార్యకలాపాల అణచివేతకు విస్తృత తనిఖీలు.**

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు సమన్వయంతో ముమ్మర తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు.- ఈ ప్రత్యేక డ్రైవ్లో భాగంగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు ఒకేసారి తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు, నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి, శాంతిభద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.ప్రజా ప్రదేశాల్లో ఓపెన్ డ్రింకింగ్ / ఓపెన్ బూసింగ్ వంటి చర్యలపై కూడా కేసులు నమోదు చేసి, ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించారు- జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలు భంగం కలిగించే ఎలాంటి చర్యలను మేము సహించము. ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాము. ముమ్మర తనిఖీలు నేరాలను ముందుగానే అరికట్టడానికి చాలా కీలకం. అందుకే జిల్లా వ్యాప్తంగా సమన్వయంతో ఇవి నిర్వహిస్తున్నాము. ఓపెన్ బూసింగ్, అసాంఘిక కార్యకలాపాలు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తాయి. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు. పోలీసులు ఫీల్డ్ స్థాయిలో నిరంతరం నిఘా పెంచుతూ, ప్రతి అనుమానాస్పద అంశాన్ని పరిశీలిస్తున్నారు.ప్రజలు కూడాపోలీసులకుసహకరించి, ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలి. మనం అందరం కలిసి పనిచేస్తేనే జిల్లా పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్లు కొనసాగుతాయని, ప్రజలు చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



తెలుగు భాషా ప్రవంతి ఆధ్వర్యంలో నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు 178వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గూడూరు మండలం పాలిచర్ల వారి పాలెం ఉన్నత పాఠశాల నందు ఘనంగా కందుకూరి వీరేశలింగం 178 జయంతి ఉత్సవాలను నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. తెలుగు భాషా ఉపాధ్యాయులు దేశి రెడ్డి ప్ర జేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా జర్నలిస్టుగా, సంఘసంస్కర్తగా, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ బాలికల పాఠశాల ఏర్పాటు చేయడం, వితంతు పునర్వివాహాలను చేయడం, మూఢనమ్మకాలను ప్రారదోలడం, ఆధునిక తెలుగు సాహిత్యంలో నాటకము, నవల,ప్రహసనము వంటి ప్రక్రియలను ప్రవేశపెట్టి గద్య తిక్కనగా పేరు పొందారని, మహిళల కోసం శరణాలయాలు స్థాపించారని, రాజశేఖర చరిత్ర, నవల,వివేకవర్ధిని, సతీ హిత బోధని, వంటి వాటి ద్వారాసంఘ సంస్కరణఉద్యమానికి, సామాజిక చైతన్యానికి నాంది పలికిన నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు ని, ఆదర్శాలు, సంఘసంస్కరణ అందరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కందుకూరి వీరేశలింగం పంతులు జీవిత చరిత్రపై ఉపన్యాస పోటీలు, చిత్రలేఖన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయిని పి నాగభూషణమ్మ మాట్లాడుతూ తెలుగు నాట బాలికల కోసం తొలి పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత కందుకూరి గారిదే నని, వివేకవర్ధిని పత్రిక ద్వారా సామాజిక చైతన్యం తీసుకొచ్చిన మహనీయులని తెలిపారు. తెలుగులో వార్షిక పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ చంద్రశేఖర్, కె మధుసూదన్ రావు, ఎన్ లీల, రవీంద్ర, డివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు



## శెట్టిపల్లి ప్రజల దశాబ్దాల కల సాకారం.. భూ సమస్య పరిష్కారంతో వెల్లివిరిసిన ఆనందం

### చిరాలమ్మ జాతరలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

### ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే శెట్టిపల్లి వాసులకు న్యాయం జరిగింది



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి సమీపంలోని శెట్టిపల్లి గ్రామంలో వెలసిన అపరశక్తి స్వరూపిణి శ్రీ చిరాలమ్మ తల్లి 31 వ జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . పాల్గొని



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక అభిషేకాలు, అరణ సేవల్లో పాల్గొన్న ఆయన, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ దేవత చిరాలమ్మ తల్లి ఆశీస్సులతోనే ఈ చిక్కుముడి వీడింది. భూ సమస్య పరిష్కారం కావడంతో రైతుల ముఖాల్లో ఆనందం చూడటం గర్వంగా ఉంది. శెట్టిపల్లి ప్రజల సహనానికి, మా ప్రభుత్వ చిత్తశుద్ధికి దక్కిన విజయం అని దివాకర్ రెడ్డి తెలిపారు. చిరాలమ్మ జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభతో పాటు, భూ సమస్య తీరిన ఆనందంతో గ్రామస్తులు ఛైర్మన్ దివాకర్ రెడ్డి .ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు మరియు శెట్టిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన టిటిడి బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి గురువారం రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించారు. పీఠం నిర్వాహకులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పీఠాధిపతులు పూజ్యశ్రీ మాతాజీ వారిని దర్శించుకుని, వారి ఆశీర్వచ నాలు అందుకున్నారు. పీఠంలోని ఆధ్యాత్మిక వాతావరణం, సాత్విక శక్తి ఎంతో ప్రశాంతతను చేకూర్చాయని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. లోకకల్యాణార్థం పీఠం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన శ్లాఘించారు.



## ప్రజల భద్రతే లక్ష్యంగా.. పోలీసుల విస్తృత అవగాహన

### సైబర్ నేరాలు, రహదారి భద్రతపై ముమ్మర ప్రచారం

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

ప్రజల భద్రత, నేరాల నియంత్రణే ధ్యేయంగా అన్నమయ్య జిల్లా పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివిధ చట్టాలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఒకవైపు స్నేహపూర్వక వాతావరణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూనే, మరోవైపు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కొరడా ఝుళిపించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. స్మార్ట్ ఫోన్ల వినియోగంలో జరిగే ఆన్లైన్ మోసాలు, ఓటీపీ ఫ్రాడ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్థులతో మమేకమై వివరించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా భద్రతా చట్టాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరిస్తూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై దిశానిర్దేశం చేశారు. మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం వల్ల జరిగే అనర్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రాణనష్టాన్ని వివరించారు. యువత పెడదారిన పడకుండా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు నిబంధనల అమలులో పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ప్రధాన కూడళ్లు, రహదారుల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారికి అక్కడికక్కడే ఈ-చలాన్లు విధించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసమే ఈ చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా చట్టాలను గౌరవించాలని పోలీసు యంత్రాంగం విజ్ఞప్తి చేసింది



## సామాన్య భక్తులను విస్మరించి... సేవ టికెట్ల ధరలు పెంచి

### వివాదాస్పదంగా మారుతున్న సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు నిర్ణయాలు.





ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సరుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి వారి సేవలకు సంబంధించి సామాన్య భక్తులను దూరం చేసేల బుధవారం జరిగిన సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలు ఉన్నట్టు పలువురు భక్తులు వాపోతున్నారు. ముఖ్యంగా స్వామివారికి సంబంధించి వివిధ సేవా టికెట్ల ధరలను ఏకంగా రెట్టింపు చేయడంపై భక్తుల్లో సర్వత్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నాయి.ప్రతిరోజు కొన్ని లక్షల మంది దర్శించుకుంటున్న తిరుమల ఏడుకొండలు వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో కూడా ఈ స్థాయిలో సేవా టికెట్లు ఉండదేమో అనిపిస్తుంది.. దీన్ని తలదన్నేటట్టు సురుటుపల్లి శ్రీపల్లికొండ స్వామి ఆలయంలో సేవా టికెట్ల పెంపుదలపై ప్రస్తుత ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో బోర్డు సభ్యులు తీసుకున్న నిర్ణయాలు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇందులో భాగంగానే దక్షిణామూర్తి అభిషేకాలు టికెట్టు ధరలు 1116 నుంచి ఏకంగా రూ.2116 కు పెంచేశారు.అలాగే శాశ్వత అభిషేక టికెట్ ధర 3000 నుంచి 10,000,వివాహాలు చేసుకోవాలంటే 3116 రూపాయల నుంచి ఏకంగా 5116 రూపాయలకు పెంచేశారు.ఇక ప్రధానంగా ప్రతి నెల అమావాస్య,పౌర్ణమికి ముందు వచ్చే త్రయోదశి రోజున,శని త్రయోదశి రోజున ఆలయంలో జరిగే ప్రదోష పూజలకు నందికి ఎదురుగా కూర్చోవడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రదోష టికెట్లు500 రూపాయలు నుంచి వెయ్యి రూపాయలకు పెంచారు.దీంతోపాటు నిత్యం జరిగే రుద్రాభిషేక టికెట్ ధర 516 నుంచి 1116 కు పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. ఇలా అన్ని సేవా టికెట్లు ధరలను రెట్టింపు చేయాలన్న నిర్ణయాన్ని ప్రస్తుత ధర్మకర్తల మండలి ఆమోదించడంపై విమర్శలు వినిపిస్తోంది.పైగా ఈ ఆలయానికి ఆంధ్ర ప్రాంతం నుంచి భక్తులే కాక తమిళనాడు నుంచి కూడా అధికంగా వస్తుంటారు. ముఖ్యంగా శని దోస నివృత్తి కోసం ప్రదోష పూజా కార్యక్రమంలో విఐపి లతోపాటు సామాన్య భక్తులు అధికంగా పాల్గొనడం గమనార్హం.ఆలయ అధికారులు రూపొందించిన అజెండాకు సైసై అని తల ఊపడంతో భక్తజనం మండిపడుతున్నారు.బుధవారం జరిగిన పాలకమండలి సమావేశంలో సేవా టికెట్లు ధరల పెంపుపై భక్తులు విస్మయానికి గురవుతున్నారు. ఈ విషయంలో సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకోకుండా పాలక మండలి తీసుకున్న నిర్ణయాలు తీవ్ర విమర్శలకు దారితీసింది.దాతలు దగ్గరకు వెళ్లి విరాళాల సొమ్ముతో ఆలయ అభివృద్ధి చేయాల్సిన పాలకమండలి తద్భిన్నంగా టిక్కెట్లు ధరలు పెంచి ఆదాయం పెంచడానికి నిర్ణయాలు తీసుకోవడం పట్ల సామాన్య భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఛైర్మన్తో పాటు సభ్యులలో సగానికి పైగా ఆర్థికంగా బలపడిన వ్యక్తులే అధికంగా ఉండటం వల్ల సామాన్య భక్తుల కోసం సేవ చేయాలన్న ధ్యాన వారిలో లోపించిందేమో అంటూ భక్తులు పలువురు పేర్కొంటున్నారు.ఇంతవరకు ఈ పాలకమండలి మహాశివరాత్రి ఖర్చు,జమ,దాతల నుంచి వచ్చిన విరాళాలు వంటి విషయాలపై సమీక్షలు చేసినట్లు దాఖలాలు లేవని పలువురు సభ్యులే వాపోతున్నారు. ఏది ఏమైనా సురుటుపల్లి ఆలయంలో స్వామివారి సేవకు సంబంధించి వివిధ సేవా టికెట్ల ధరలను ఏకంగా రెట్టింపు చేయడం విమర్శలకు దారి తీస్తోంది. పైగా ఇప్పటికే ఇప్పటికైనా ధర్మకర్తల మండలి దీనిపై పునరాలోచించి సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## 2026-27 సెన్సస్‌కు తిరుపతి జిల్లాలో పూర్తి స్థాయి సిద్ధత -- 100% ఆన్‌లైన్ విధానంతో సమగ్ర ఏర్పాట్లు





ప్రజా భూమి - తిరుపతి కలెక్టరేట్ 16

తిరుపతి జిల్లాలో జరగబోయే 2026-27 సెన్సస్ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో డీఆర్‌ఓ నరసింహులు, మీడియా ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమావేశంలో సెన్సస్ ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. జిల్లాను మొత్తం 42 చార్జ్‌లుగా విభజించి సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో 36 మండలాలు, 5 మున్సిపాలిటీలు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రత్యేక చార్జ్‌గా ఏర్పాటు చేశారు. ప్రతి చార్జ్‌ను హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌గా విభజించి, ప్రతి బ్లాక్‌కు ఎన్యూమరేటర్లు, పర్యవేక్షణకు సూపర్వైజర్లను నియమించారు.సెన్సస్ నిర్వహణకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయని, జిల్లాలో చార్జ్ ఆఫీసర్లకు మూడు రోజులపాటు సమగ్ర శిక్షణతో పాటు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్ల ద్వారా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు దశల వారీగా శిక్షణ అందిస్తున్నారని, ఈ నెల 23 నుంచి తుది దశ శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈసారి సెన్సస్‌ను 100 శాతం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం ప్రధాన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ చేయనున్నారని, దీని ద్వారా సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు.అలాగే, దేశంలో తొలిసారిగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ విధానం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. ప్రజలు ముందుగానే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మే 1 నుండి హౌస్ లిస్టింగ్ దశ ప్రారంభమవుతుందని, ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహ వివరాలను సేకరిస్తారని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 2027లో జనాభా లెక్కింపు రెండో దశగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.సెన్సస్ ద్వారా సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఈ డేటాను ఎటువంటి సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయరని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకే ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా నిజమైన వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సెన్సస్‌పై అవగాహన పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మీడియా సహకారం అవసరమని తెలిపారు. మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని కోరారు.సుమారు 15 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్న ఈ సెన్సస్‌ను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అందరి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలిపారు.

## నాయుడుపేట నూతన తాసిల్దార్ జి యువరాజ్ బాధితుల స్వీకరణ

### నాయుడుపేట లో భూమాఫియా ఆటలు సాగనివ్వం.. ప్రభుత్వ భూముల కబ్జాలపై తహసీల్దార్ యువరాజ్ ఉక్కుపాదం

### అసైన్మెంట్ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు.. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై నూతన తహసీల్దార్ ధ్వజం

### భూ అక్రమార్కుల గుండెల్లో దడ.. ప్రభుత్వ ఆస్తుల రక్షణే ప్రథమ కర్తవ్యం: తహసీల్దార్ జి. యువరాజ్



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జి. యువరాజ్ తొలిరోజే భూ అక్రమార్కులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మండలంలో పెచ్చరిల్లుతున్న భూ కబ్జాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. భూ కబ్జాలపై ఉక్కుపాదం:ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. నాయుడుపేట మండల పరిధిలోని ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను ఎవరైనా ఆక్రమించుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "పేదలకు కేటాయించిన అసైన్మెంట్ భూములను కొందరు అక్రమంగా చేజిక్కించుకుంటున్నారని మా దృష్టికి వచ్చింది. అటువంటి కబ్జాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం" అని ఆయన ఉద్ఘాటించారు. ప్రకృతి సంపద దోపిడీపై హెచ్చరిస్తూ భూ కబ్జాలతో పాటు మండలంలో జరుగుతున్న ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ తరలింపుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రకృతి సంపదను దోచుకునే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, బాధ్యులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా లేదా అక్రమ మైనింగ్ జరుగుతున్నా తక్షణమే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. పారదర్శకమైన పాలనతో, కబ్జా రహిత మండలంగా నాయుడుపేటను తీర్చిదిద్దుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కరించండి

### -వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడండి -సమస్యలపై గళం విప్పిన ఎంపీటీసీలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ సమస్యలు తాండవిస్తున్నప్పటికీ అధికారుల్లో కనీస చలనం కనిపించడం లేదని ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీలు ధనుంజయ రెడ్డి, షమీం తాజ్ లు పలు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. తూమకుంట, చౌళూరు, బేవినహళ్లి తదితర గ్రామపంచాయతీ పరిధిలో వాగులు, వంకల్లో ఉన్న ఇసుకను అక్రమంగా తరలిపోతున్నప్పటికీ ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు. తూమకుంట కిరికెర పంచాయతీలలో నూతనంగా విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వారికి ఎందుకు మంజూరు చేయడం లేదని విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. గ్రామాల్లో పదుల సంఖ్యలో అర్హులైన వారు నూతన పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వారికి పెన్షన్లు ఎప్పుడు మంజూరు చేస్తారని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని ఉపాధి హామీ పథకం అధికారులను కోరారు. వీరితో పాటు పలువురు ఎంపీటీసీలు గ్రామాల్లో ఎండ తీవ్రత వల్ల నీటి ఎద్దడి తీవ్రమవుతున్నదని, వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని నీటి సమస్య తెలపకుండా చూడాలని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. గ్రామాల్లో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు ఉన్నారా అంటూ ఆ శాఖ అధికారులను నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రైతులకు ఇస్తున్నారా, ఇస్తే ఏ గ్రామంలో ఏ రైతులకు ఇచ్చారో వివరాలు వెల్లడించాలని మండల ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. దీంతోపాటు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు నిలదీశారు. దీనిపై ఎంపీడీఓ దామోదరమ్మ మాట్లాడుతూ, పంచాయతీలలో అధికారుల పాలన కొనసాగుతుండడంతో అధికారులు నేరుగా సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పంచాయితీ ఆస్తులకు పంచాయితీ అధికారులే కాకుండా ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరిస్తే గ్రామాల్లో అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ కే.వీ. పల్లి మండల బూత్ కన్వీనర్ గా పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి



ప్రజభూమి :పీలేరు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. కే.వీ. పల్లి మండల బూత్ కన్వీనర్‌గా సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గారిని నియమిస్తున్నట్లు పార్టీ ప్రతినిధులు ఈ రోజు అధికారికంగా ప్రకటించారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న సంబంధాలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి మరియు మాజీ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి, రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గారికి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గారికి,పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి, హరీష్ రెడ్డి గారికి మరియు హరిప్రసాద్ రెడ్డి గారికి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య
11
శుక్రవారం 17 ఏప్రిల్ 2026

# పాత్రికేయుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

## మదనపల్లి జిల్లా కేంద్రంలో పాత్రికేయుల ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం- మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి



అన్నమయ్య జిల్లా పరిధిలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా మదనపల్లి ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలోని డిఇఐసి భవనంలో గురువారం ఉదయం 8.00 గంటల నుంచి ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు, సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని సాధారణ వైద్య పరీక్షలు, ల్యాబ్ టెస్టులు, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన పరీక్షలు, వైద్య సేవలు, ల్యాబ్ సౌకర్యాలు, వైద్యుల కేటాయింపు తదితర వివరాలను ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నిత్యం ప్రజల కోసం కృషి చేసే పాత్రికేయులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా అందించే పరీక్షలు బయట చేయిస్తే రూ.4,000 నుంచి రూ.5,000 వరకు ఖర్చవుతాయని, ప్రభుత్వమే ఉచితంగా అందించడం జర్నలిస్టుల సంక్షేమానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, ఆర్ఎంఓ డాక్టర్ రాధిక, జిల్లా డిసిహెచ్ఎస్ లక్ష్మీప్రసాద్, వైద్య బృందం, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల నిత్య చైతన్యానికి ప్రేరణ నాటకం

## నాటక రంగ దినోత్సవంలో వైవీయూ డీన్ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య




ప్రజా భూమి కడప: మానవ సమాజంలో నాటకం అజరామరం, నిత్య చైతన్యానికి ప్రేరణ అని యోగివేమన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగ డీన్ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ శాఖ పరిధిలోని థియేటర్ ఆర్ట్స్ విభాగం కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భంగా " తెలుగు నాటక రంగ దినోత్సవం" లో భాగంగా ఆయన చిత్రపటానికి ప్రొఫెసర్ కంకణాల గంగయ్య, ఫైన్ ఆర్ట్స్ శాఖ హెడ్ డాక్టర్ కోటా మృత్యుంజయరావు, రంగస్థలం కళల విభాగ అధ్యాపకులు డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళా రంగంలో విశేష కృషిచేసిన కళాకారులను సత్కరించే కార్యక్రమం గురువారం విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలన భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ తెలుగు నాటకరంగ పితామహుడు కందుకూరి వీరేశలింగం తన నాటకాల ద్వారా తెలుగు ప్రజల్లో సామాజిక స్పృహ చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలిపారు. రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వంటి సంఘసంస్కర్తల సూచనలే బ్రిటిష్ గవర్నమెంట్ లో చట్టాలుగా వచ్చాయని గుర్తు చేశారు. రాజశేఖర్ చరిత్ర అనే మొట్టమొదటి తెలుగు నవలను రాశారన్నారు. పురాణాలు, పద్య నాటకాలుగా ఉన్న కాలంలో వచన నాటకాలు రాసి సమాజ ఉద్ధరణకు కృషి చేసిన కందుకూరి జయంతిని మనం నాటక రంగ దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సురభి నాటక సమాజం తెలుగువారు అలానే కడప జిల్లాకు చెందిన వారు కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. డాక్టర్ కోటా మృత్యుంజయరావు మాట్లాడుతూ షేక్స్పియర్ ఏ ఆంగ్లంలో డ్రామాలు రచించి ఎంత చైతన్యం తీసుకువచ్చారో తెలుగువారిలో చైతన్య స్ఫూర్తిని నింపిన వారు కందుకూరి అని కొనియాడారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు నటులేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫైన్ ఆర్ట్ శాఖలో లలిత కళల విభాగ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రంగస్థల కలల విభాగాధ్యాపకులు డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి సభ కు అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు నాటకరంగా చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. రంగస్థలం కలలో పేరు ప్రఖ్యాతులు సాధించిన సూలం పోలయ్య (కొల్లూరు మండలం సీతారుపల్లి), జల్దీ గంగయ్య (ఎర్రగుంట్ల), తంగా నారాయణ యాదవ్ (చింతకొమ్మదిన్నె మండలం అశ్వర్థ గారి పల్లె) లను ఘనంగా సత్కరించారు. కళాకారులు ఆలపించిన పద్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, ఫైన్ ఆర్ట్ శాఖ అధ్యాపకులు సి.హెచ్. వెంకటేష్, బి.ఈరప్ప, బి. చిన్న రాయుడు, ఎం.వాసవి, ఎస్. చంటి, సుధాకర్, విద్యార్థులు కళాకారులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్ ను ఘనంగా సన్మానించిన చిరు వ్యాపారులు

## చిరు వ్యాపారుల కు సంవత్సరం పాటు గెట్ రుసుము ఉచితం,సొంత నిధులు అందించిన ఆరిఫ్



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

లక్కిరెడ్డి పల్లె పంచాయతీ గెట్ 151000 రూపాయలకు ఒక సంవత్సరం టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్ తన సొంత నిధులు అందింస్తు చిరు వ్యాపారులు ఊరట కలిగించారు ఈ సందర్భంగా చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్ ఘనంగా సన్మానించారు. లక్కిరెడ్డిపల్లి మండలం పరిసర ప్రాంత పేద ప్రజలకు వాహనదారులకు చిరు వ్యాపారులకు గత సంవత్సరం నుంచి సొంత నిధులతోనే గ్రామ పంచాయతీ డబ్బులు చెల్లిస్తూ చిరు వ్యాపారుల నుంచి గేటు వసూలు చేయకుండా ఆదర్శంగా నిలుస్తున్నారు ఏ ఒకరు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో మైనార్టీ టిడిపి నాయకులు అసెంబ్లీ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ సొంత నిధులు చెల్లిస్తున్నానని అన్నారు. లక్కిరెడ్డిపల్లి పంచాయతీ బస్టాండ్ గేటును గత సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా ఆరిఫ్ దక్కించుకోవడం చిరు వ్యాపారస్తులు వాహనాదారులందరూ సంతోషం హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తి ఉండడంవల్ల మనమందరం భవిష్యత్తులో ముందుకు వెళ్లొచ్చు. మన బ్రతుకులు మన పిల్లల భవిష్యత్తు మెరుగుపడుతుందని మండలం అభివృద్ధి కార్యక్రమాల్లో ముందు అడుగులు వేస్తుందని మనకు చాలా నమ్మకం ఉంది అని చిరు వ్యాపారులు చెప్పుకొచ్చారు. ఇలాంటి వ్యక్తి మన మండలానికి స్ఫూర్తిదాయకంగా మారనున్నారు..ఈ కార్యక్రమం లో హాస్పిటల్ కమిటి సభ్యులు వెంకట్రామరాజు, భాస్కర్ రెడ్డి,జె కె టైలర్,అమిర్, చింతకుంట పల్లె బాబు, ,మాజీ డీలర్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు

# సోలార్ పవర్ ప్లాంట్ పనులను పరిశీలించిన ఎస్ఈ

ప్రజాభూమి, వేముల



మండల పరిధిలోని వేల్పుల,కేకే కొట్టాల గ్రామాల మధ్య నిర్మా ణంలో ఉన్న రెండు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులను కడప విద్యుత్ శాఖ సూపరిం టెండింగ్ ఇంజనీర్ సోమా శ్రీనివాసులు గురువారం పరిశీ లించారు. ఏడీఈ నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి ప్లాంట్‌ను సందర్శించిన ఎస్ఈ శ్రీనివాసులు నిర్మాణ పనుల పురోగతిని కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. సౌర విద్యు త్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ కొరతను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ప్రాజె క్టులు అత్యంత అవసరమని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్లాంట్‌ను త్వరలో నే విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, అసిస్టెంట్ లైన్ మెన్ మజార్ భాష, కంపెనీ ప్రతినిధులు రమణ, కాంట్రాక్టర్లు శ్రీనివాసుల రెడ్డి,శివరామ్ పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు డిఏ వెంటనే విడుదల చేయాలి

## ఏఐబిడిపిఏ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ సుధాకర్ డిమాండ్

ప్రజా భూమి కడప:



బిఎస్ఎన్ఎల్ లో పనిచేస్తున్న పెన్ష నర్లకు ఈ ఏడాది జనవరి నుంచి డిఏ విడుదల చేయాలని ఏఐబి డి పి ఏ జిల్లా కార్యదర్శి కళ్యా సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం టెలికం డిపార్ట్మెంట్ జీఎం కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా బీఎస్ఎన్ఎల్ లో నిలుపుదల చేయలేదని పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ లో పెన్షనర్లుగా ఉన్నవారికి డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికం చెల్లిస్తుందని,బిఎస్ఎన్ఎల్ లాభనష్టాలతో పెన్షనర్లకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. బిఎస్ఎన్ఎల్‌లో పనిచేసినప్పుడు తాము పెన్షన్ కాంట్రిబ్యూషన్ డి ఓ టి కి చెల్లించారని పేర్కొన్నారు. వెంటనే తమకు డిఏ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలు ఏఐబి డి పి ఏ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్ ఎన్ ఈ పి ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండన్న, రెడ్డప్ప, ఏఐబిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్కిల్ ఆర్గనైజర్ బాల గోవిందప్ప, కోశాధికారి తిప్పారెడ్డి, పెద్ద ఎత్తున పెన్షనర్లు పాల్గొన్నారు.

# విద్యాశాఖ నిబంధనలు పాటించని నారాయణ విద్యా సంస్థ లు

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్



ప్రజా భూమి కడప :ప్రభుత్వం నిబంధనలో ఏమాత్రం లెక్కచేయకుండా నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్ డిమాండ్ చేశారు. గురువారం బిల్డప్ సర్కిల్ వద్ద ఉన్న నారాయణ పాఠశాలలో తరగతులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వేసవి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం వరకు పాఠశాలలు నడపాలని నిబంధనలు ఉన్న దానికి విరుద్ధంగా నారాయణ విద్యాసంస్థలు సాయంత్రం వరకు నడుపుతున్నారని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్ర విద్యాశాఖ విద్యార్థుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధతో మధ్యాహ్నా వరకే పాఠశాలలు నడుపుకోవాలని ఆదేశించిన నారాయణ విద్యాసంస్థలు అధికారం అనే మదంతో ఇష్టానుసారంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. ఈ సమాచారం అనేకమార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియపరచిన వారి పైన చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అందరికీ వర్తిస్తాయని, కేవలం నారాయణ విద్యా సంస్థలకు వారికే ప్రత్యేకంగా ఉండదని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యాసంస్థల దగ్గర, విద్యాశాఖ కార్యాలయంలో వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నగర్ నాయకులు ఓంకార్, చందన్ కుమార్, నాని పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



యువత ఎంతో ఆసక్తిగా నేర్చుకునే డ్రోన్ టెక్నాలజీలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉ శీటాయని, అభ్యర్థులు వాటిని ఉపయోగిం చుకొని జీవితంలో స్థిరపడాలని జిఎంఆర్ రక్ష అకాడమీ శిక్షణ ఇన్చార్జ్ కల్నల్ కృష్ణా నయ్యర్, హిందూపూర్ ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల నుండి ఐదు డిగ్రీ కళాశాలకు చెందిన 30 మంది డిగ్రీ విద్యార్థులు పిఎం ఉష పథకం కింద వారం రోజులపాటు కొడికొండ చెక్ పోస్ట్ లో ఉన్న జిఎంఆర్ రక్ష అకాడమిలో శిక్షణ పొందారు. ఉన్నత విద్యాశాఖ అనుమతితో, గుంతకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్థిక సహకారంతో చేపట్టిన గురువారం పూర్తయినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ప్రదానం చేసిన ధ్రువపత్రాల ద్వారా విద్యార్థి యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రక్షా అకాడమీ కమాండెంట్ నవీన్ త్యాగి, ఏజీయం గోప కుమార్, సిబ్బంది రామారావు, అశోక్ టాకూర్, రాజ శేఖర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, అధ్యాపకులు ఎల్.ఆర్. రమేష్, భోజప్ప, సరస్వతి, సుబ్బరాయుడు,నందిని, పీడీ ఆశ సయ్యద్ శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్డెప్పగారి నియామకంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం -టీడీపి యువ నాయకుడు జింక శ్రీనివాసులు



ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రెడ్డెప్పగారి శ్రీనివాసుల రెడ్డి నియామకం పట్ల మాధవరం-1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్‌కు చెందిన టీడీపి యువ నాయకుడు జింక శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ నియామకం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. శ్రీనివాసుల రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తోందని కొనియాడారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కుటుంబాలను ఆదుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపి నాయకులు, యువత పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి (సీజిఎల్) లో మెరిసిన పులివెందుల ఆణిముత్యం పేరుసోముల మన్విత( జీఎస్టీ ఇన్స్పెక్టర్ )

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని పెద్దకొండప్ప 2 కాలనీలో నివాసం ఉంటున్న పేరుసోముల గంగాధర్ రెడ్డి, అనసూయ దంపతులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు. వీరి కుమార్తె అయినటువంటి మన్విత ఎన్ఐటి కాలికట్ కేరళలో బీటెక్ చదివి ఈ సంవత్సరం నిర్వహించిన ఎస్ ఎస్ సి( సిజిఎల్ ) లో 342 మార్కులు సాధించి జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగా నికి అర్హత సాధించింది. ఈ విషయం తెలిసిన కాలనీవాసులు, బంధుమిత్రులు మన్వితకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన్వితతో పాటు ఆమె సోదరుడు ఎస్బిఐలో అసిస్టెంట్ మేనేజర్ గా,వదిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులే.

# గ్యారంపల్లి కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం

ప్రజభూమి :పీలేరు




కంభంవారిపల్లి మండలం గ్యారంపల్లి గ్రామపంచాయతీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి.కొత్త పల్లి నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధనోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన,విలువలతో కూడిన విద్య లభిస్తుందని పేర్కొన్నారు.వెనక బడిన విద్యార్థుల కోసం ఖీచీ కార్యక్రమం నిర్వహిస్తున్నామ ని తెలియజేసారు. ముఖ్యగా దేశభక్తి ని పెంపొందించుకోవాలనిఅన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్యారంపల్లి వీూజ సూర్య నారయణ మాట్లాడుతూ గతంలో ఈపాఠశాలలో 20మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారని ఇప్పుడు ఆ పాఠశాలలో 49 ఉన్నారని తెలిపా?రు. ప్రతి సంవత్సరం పిల్లల కు ఉచితం గా విద్యా సామాగ్రి అందిస్తున్నాని రాబోయే సంవత్సరానికి కూడ ఉచితం గా విద్యా సామగ్రిని అందిస్తాని చెప్పడం జరిగింది. బాగా చదివి మీ తల్లి తండ్రులు కు పాఠశాల కు మంచి పేరు తేవాలని ఈసందర్భంగా తెలిపారు. మరో అతిది రాధాకృష్ణ మాట్లాడుతూ 3 వ తరగతి నుండి హాస్టల్ సౌకర్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ముఖ్య గా పిల్లల కు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని తల్లి తండ్రులు ను కోరారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరు.ఆటలలోగెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేబి ప్రసన్న లక్ష్మీ, వెంకటరమణ, ప్రభాకర్, తల్లి తండ్రులు, విద్యార్థులు ఫాల్గొన్నారు.

# వెలగచర్ల విషాదం

## బాధిత కూలీలను పరామర్శించిన జనసేన నేత అతికారి క్రిష్ణ

ప్రజాభూమి, రాజంపేట:



పెనగలూరు మండలం వెలగచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన, గాయపడిన కూలీలను రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ పరామర్శించారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి, వారికి అందుతున్న వైద్యం గురించి వైద్యులతో చర్చించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, సుమారు 40 మంది గాయపడ్డారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి, కడప ఆసుపత్రులకు తరలించారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ.. ఉపాధి కోసం వెళ్తున్న కూలీలకు ఇలా జరగడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు ప్రభుత్వం నుండి తగిన పరిహారం అందేలా కృషి చేస్తామని, జనసేన మరియు చీణూ కూటమి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియామకంపై హర్షం

## యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి

ప్రజాభూమి, కడప సిటీ:



తెలుగు దేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి నారా లోకేష్ నియమితులైన సందర్భంగా తెలుగు యువత వేముల మండల ప్రధాన కార్యదర్శి ఎమ్. వేణుగోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన నారా లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో యువతకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ, వారికి విస్తృత స్థాయిలో అవకాశాలు ఇవ్వాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026



## జగన్ బ్రతుకే ఒక అరాచకం..
# మత్స్యకారుల ద్రోహి జగన్ రెడ్డి

**జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకున్న చరిత్ర నీది కాదా?**
**సాగర్ డిఫెన్స్‌పై అసత్య ప్రచారాలు ఆపాలి: మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**



అమరావతి/మంగళగిరి, (ప్రజాభూమి ప్రతినిధి):
గత ఐదేళ్ల పాలనలో మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అరాచకానికి నిలయంగా మార్చిన జగన్ మోహన్ రెడ్డికి మత్స్యకారుల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర గను లు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన జగన్ వైఖరిపై నిప్పులు చెరిగారు.హార్బర్ పనులను అడ్డుకున్నది జగనేజువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో జగన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి తీవ్రం గా ఖండించారు.నిధుల నిలిపివేత: జగన్ అధికా రంలో ఉన్నప్పుడు బిల్లులు ఇవ్వకుండా, నిధులు విడుదల చేయకుండా హార్బర్ పనులను కావా లనే అడ్డుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేసి, 901 మీటర్ల జెట్టీ, ఫిష్ ల్యాండింగ్ సెంటర్, కోల్డ్ స్టోరేజీలతో అత్యాధునిక హార్బర్‌ను పూర్తి చేస్తున్నామని తెలిపారు. దేశ రక్షణపై అవగాహన లేదా?సాగర్ డిఫెన్స్ సంస్థకు భూ కేటాయింపులపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి తప్పుబట్టారు."దేశ రక్షణ కోసం పరిశోధనలు చేసే సాగర్ డిఫెన్స్ వంటి సంస్థలను తరిమేస్తాననడం జగన్ దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనం. మొత్తం హార్బర్‌ను ఇచ్చేస్తున్నారని అబద్ధాలు చెబుతున్నారు. నిజానికి కేవలం 170 మీటర్ల ప్రాంతాన్ని మాత్రమే కేటాయించాం. దేశం కంటే జగన్‌కు 'గొడ్డలి రాజకీయం' పైనే మక్కువ ఎక్కువ." అని మంత్రి ఎద్దేవా చేశారు.మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వంమత్స్యకారుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి ఈ సందర్భంగా వివరించారు:జీవో 217 రద్దు: మత్స్యకారుల పొట్టకొట్టే జీవోను రద్దు చేసి వారికి పూర్వ వైభవం తెచ్చాం.వేట నిషేధ సాయం గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయడంతో పాటు, సాయాన్ని రూ. 20 వేలకు పెంచాం. సముద్ర సరిహద్దుల్లో 650 హార్స్ పవర్ ఇంజిన్ల స్పీడ్ బోట్లతో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్ల దోపిడీని అరికట్టాం.పెట్టుబడులను తరిమేసిన చరిత్ర నీదికియా మోటార్స్, అమరరాజా, లూలు గ్రూప్ వంటి సంస్థలను బెదిరించి పొరుగు రాష్ట్రాలకు తరిమేసిన ఘనత జగన్‌దేనని మంత్రి విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తుంటే జగన్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం, ప్రజలను రెచ్చగొట్టడమే జగన్ నైజమని, 11 సీట్లకు పరిమితమైనా ఆయనకు బుద్ధి రాలేదని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అవనిగడ్డలో ప్రొటోకాల్ రగడ..
### స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పై తీవ్ర స్థాయిలో మండిపడిన వైసీపీ నేతలు

అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి



దళితులను కించపరచడం, ప్రజా ప్రతినిధులను అవమా నించడం స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కి అలవాటే:- వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి.అవనిగడ్డ మండలం, అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ గారు మాట్లాడుతూ నిన్న అవనిగడ్డలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ వద్ద శిలాఫలకం పై స్థానిక ప్రజా ప్రతినిధి ఫోటో లేకపోవడం ఆ విషయం గురించి నిన్న జరిగిన రగడ ప్రజా ప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఎంత గౌరవం ఇస్తున్నారో అవనిగడ్డ నియోజకవర్గం మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలు అందరికీ తెలుసు, కాబట్టి ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గమనించేలా స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ను ఒక మాట అడుగుతున్నాను, గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీతాయలంకలో ఎవరో ఒక అభిమాని, తాను సొంతంగా వేసుకున్న ప్లెక్సిలో అప్పటి దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు గారి, ఫోటో ప్రొటోకాల్ లేదని అప్పటి స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు గారు దళితులను అవమానిస్తున్నారు అంటూ ప్రత్యక్షంగా మీరే మీడియా పత్రికా సమావేశం పెట్టి హడావిడి చేశారు, ఎవరు అభిమాని వేయించుకున్న ప్లెక్సికే అంతా హడావిడి చేసిన మీరు నిన్న కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫోటో శిలాఫలకంపై లేకపోవడం మీరు దళితులను కించపరిచినట్టు కాదా, ఎదుటివారు చేస్తే తప్పు మీరు చేస్తే ఒప్పా మీరు ఇప్పటికైనా శుద్ధపూస మాటలు ఆపి, అసలు మీరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ప్రజలచేత ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులు జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలను ఏరోజైనా గౌరవించరా, ఒక్క ప్రొటోకాల్ విషయమే కాదు అసలు అవనిగడ్డ నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి ఈ నియోజకవర్గంలో మీ తండ్రి మండలి వెంకట కృష్ణారావు గారు, మీరు ఎక్కువ కాలం శాసనసభ్యులు పని చేశారు.

అప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ఏమైనా అభివృద్ధి చెందిందా రాష్ట్రంలో జిల్లాలో ఈ అవనిగడ్డ నియోజకవర్గం చివర ఎలా ఉందో అభివృద్ధిలో కూడా అలానే ఉంది, మీరు ఎన్నిక చేసిన వారికే ప్రొటోకాల్ దిక్కు లేదు అసలు మీకు ప్రజలు అంటే గౌరవం విలువ ఉన్నాయా, గతంలో సింహాద్రి రమేష్ బాబు గారి, తనయుడు ఒక విద్యాసంస్థకి చైర్మన్ గా ఉంటూ ఆ హోదాలో ఆ స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైతే దానిని కూడా మీరు రాజకీయంగా విమర్శించారు, మరి నీ తనయుడు షాడో ఎంఎల్ఏ గా నియో జ కవర్గంలో అన్ని కార్యక్రమాల్ని అధికారికంగా చేస్తుంటే దాని గురించి మాట్లాడారు, ఈ రోజు ఒక పత్రికలో చూసాము మీరు సారి చెప్పారు అని మీరు తప్పు చేస్తారు సారి చెప్తారు, ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పని చేయమని అంతేగానిఇలా నియోజకవర్గంలో రగడలు గొడవ లు సృష్టిస్తూ నియోజకవర్గాన్ని కలుషితం చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో అవనిగడ్డ మండ లం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్(గోపి), అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, వైఎస్ఆర్సీపీ బీసీ నాయకులు జంపాన మురళీ, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు, వైఎస్ఆర్సీపీ ఎస్సీ నాయకులు మునిపల్లి ఇజ్రాయిల్ వైఎస్ఆర్సీపీ నాయకులు పెనుమూడి చంద్రశేఖర్, అవనిగడ్డ సాంబయ్య మరియు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని ఒక 'డ్రామా ఆర్టిస్ట్'.. తబలా వాయించడంలో ఆయనకు ఆయనే సాటి



**బందరు పోర్టును గోగులేరుకు అమ్మేసిన ఘనుడు నాని: జనసేన నేత బండి రామకృష్ణ ధ్వజం**

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి):
మాజీ మంత్రి పేర్ని నానిపై జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేర్ని నాని తీరును ఎండగట్టారు. రాజకీయాల్లో నానిలా నటించడం ఎవరి వల్ల కాదని, ఆయన ఒక గొప్ప 'నటుడు' అని ఎద్దేవా చేశారు.తబలా వాయిద్యంలో నాని మేటి: "రాజకీయాల్లో మాటలతో తబలా వాయించడంలో పేర్ని నానిని మించిన వారు లేరు. ప్రజలను మభ్యపెట్టడంలో ఆయన సిద్ధహస్తుడు" అని బండి రామకృష్ణ మచిలీపట్నం ప్రజల కలల ప్రాజెక్టు అయిన బందరు పోర్టును గోగులేరుకు అమ్మేసిన ఘనత పేర్ని నానిదేనని ఆయన ఆరోపించారు. స్థానిక ప్రయోజనాలను తాకట్టు పెట్టిన వ్యక్తి నాని అని మండిపడ్డారు.నటనలో ఆయనతో పోటీ పడలేం: "పేర్ని నాని చేసే విన్యాసాలు, ఆయన నటించే నటనను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఆయనలా నటించడం నా వల్ల, మా వల్ల కాదు" అని స్పష్టం చేశారు."ప్రజలను తప్పుదోవ పట్టించేలా పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. బందరు అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర నానిది. పక్కా డ్రామాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలి."— బండి రామకృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ఈ సమావేశంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు గద్దం రాజు,కొట్టె వెంకట్రావు, సాయన శివయ్య, పార్టీ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు. నాని అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.






## గ్యారంపల్లి కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవం

ప్రజభూమి,పీలేరు :
పీలేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి.కొత్త పల్లి నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన,విలువలతో కూడిన విద్య లబిస్తుందని పేర్కొన్నారు.వెనక బడిన విద్యార్థుల కోసం FLN కార్యక్రమం నిర్వహిస్తున్నామ ని తెలియజేసారు. ముఖ్యగా దేశభక్తి ని పెంపొందించుకోవాలనిఅన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్యారంపల్లి MPTC సూర్య నారయణ మాట్లాడుతూ గతంలో ఈపాఠశాలలో 20మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారని ఇప్పుడు ఆ పాఠశాలలో 49 ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం పిల్లల కు ఉచితం గా విద్యా సామాగ్రి అందిస్తున్నాని రాబోయే సంవత్సరానికి కూడ ఉచితం గా విద్యా సామగ్రిని అందిస్తాని చెప్పడం జరిగింది. బాగా చదివి మీ తల్లి తండ్రులు కు పాఠశాల కు మంచి పేరు తేవాలని ఈసందర్భంగా తెలిపారు. మరో అతిది రాధాకృష్ణ మాట్లాడుతూ 3 వ తరగతి నుండి హాస్టల్ సౌకర్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ముఖ్య గా పిల్లల కు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని తల్లి తండ్రులు ను కోరారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరు.ఆటలలోగెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేబి ప్రసన్న లక్ష్మీ, వెంకటరమణ, ప్రభాకర్, తల్లి తండ్రులు, విద్యార్థులు ఫాల్గొన్నారు.

# దీక్ష ఎందుకు చేశావు...?
## ఏం సాధించావు అని దీక్ష విరమించావు

ప్రజాభూమి, సిద్దవటం:



బీసీవై పార్టీ బోడె.రామచంద్ర యాదవ్ తలపెట్టిన బీసీ దీక్ష అర్ధాంతరంగా విరమించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీవేంపల్లి మండల నాయ కులు గోసల ఆంజనేయులు గురువారం సిద్దవ టంలో మాట్లాడుతూ... అయ్యా బోడె రామచంద్ర యాదవ్, ఎందుకు దీక్ష ప్రారంభించావు, ఎందుకు దీక్ష విరమించావు. ఏంటి మీ అజెండా మా నాయకుడు పవన్ కళ్యాణ్ ని తిట్టడమా, తెలంగాణ లో ఉండేటువంటి అంబర్పేట శ్రీనివాస్ అనే వ్యక్తితో నోటికొచ్చినట్లు ఒక సాదాసీదా మనిషిని తిట్టినట్లు తిడతారా, మీ నోటికి ఏది వచ్చే అది అరె,ఒరే పవన్ కళ్యాణ్ అని ఏంటి..? మీ భాషతో సమాజాన్ని ఏం చేయాలనుకుంటున్నారు. మీ దీక్షతో సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారు. తిట్టడమే మీ అజెండానా, ఒక రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన పిఠాపురం ఎమ్మెల్యే మా జనసేనాని పవన్ కళ్యాణ్ ని మాట్లాడాల్సిన మాటలేనా, తిట్టడం ఏంటి అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యా అంబర్పేట శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకో నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకే అర్థం కావడం లేదు. ఒక నాయకుని గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు ఏం మాట్లాడుతున్నావో నీకైనా అర్థమవుతుందా, తస్మాత్ జాగ్రత్త ఇంకోసారి ఇలా మాట్లాడితే మా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, నీ ఇంటిని ముట్టడిస్తారని ఘాటుగా హెచ్చరించారు.

అసలు ఈ బోడే రామచంద్ర యాదవ్ బాహ్య ప్రపంచానికి తెలియడానికి కారణమే, మా నాయకుడు పవన్ కళ్యాణ్. 2019లో పుంగనూరు నుంచి ఎమ్మెల్యే సీటు ఇచ్చి బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేశారు డిప్యూటీ సీఎం. పవన్ కళ్యాణ్. బీసీల కోసం దీక్ష తలపెట్టి బీసీల డిమాండ్ల కోసం నువ్వు దీక్ష చేశావు సరే బాగుంది. బీసీల కోసం అమరావతిలో 1000 ఎకరాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశావు. సరే బాగుంది నీ దీక్ష నీ ఇష్టం, మధ్యలో సినిమా వాళ్లు, మా నాయకుడు పవన్ కళ్యాణ్ మీకేం చేశారని తిట్టారు. ఇది పద్ధతేనా, సంస్కారమా అని మీ వినయ విధేయతలకే వదిలేస్తున్నాం. అదే మిమ్మల్ని ఒరే రామచంద్ర, ఒరేయ్ శ్రీనివాస్ అంటే ఎట్లా ఉంటది. చెప్పండి కానీ మేము అలా అనలేదు.మా పార్టీ క్రమశిక్షణ, విలువలు, విశ్వసనీయత, వినయ,విధేయతలతో కూడుకున్న పార్టీ అందువల్లనే అయ్యా, అన్నా అని పిలుస్తున్నాం అని జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు ఘాటుగా హెచ్చరించారు.

## స్వర్ణ గ్రామం కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన పీలేరు ఆర్డిఓ

ప్రజాభూమి,పీలేరు:
పీలేరు మండలం, ముడుపులవేముల స్వర్ణ గ్రామం కార్యాలయాన్ని పీలేరు ఆర్డిఓ శ్రీనివాసులు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్, గ్రామ సర్వేయర్ నరేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, విలేజ్ పోలీస్ భార్గవి, వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే అందుబాటులో ఉండటంతో అందుబాటులో లేని వారి గురించి ఆర్డిఓ విచారించారు. అయితే కొందరు ఉద్యోగులు జన గణన కోసం వెళ్లారని తెలిసింది. సంతృప్తి చెందని ఆర్డిఓ అక్కడి డిజిటల్ అసిస్టెంట్ విజయ్ ని పలు రకాలుగా ప్రశ్నించడంతో అతని నుంచి సంతృప్తికరమైన సమాధానాలు రాకపోవడం గమనార్హం. ప్రతి గురువారం పీలేరు ఆర్.డి.ఓ కార్యాలయంలో అందుబాటులో ఉంటా... ఆర్డీవో రాయచోటి రెవెన్యూ డివిజన్ అధికారిగా పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్న తాను ప్రతి గురువారం పీలేరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆర్డిఓ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం వినతులను సమర్పించుకోవాలని అన్నారు. అలాగే మండల పరిధిలో రెవెన్యూ అధికారులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోయినా, వివరాలు ఇవ్వకపోయినా తనకు ఆ విషయం తన దృష్టికి వస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు తహశీల్దారు శివకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య విలేజ్ రెవెన్యూ అధికారి వెంకటేష్, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, గ్రామ పోలీస్ భార్గవి, గ్రామ సర్వేయరు నరేంద్ర, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విద్యాసంస్థలు





**ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ**
**ఎస్ వి ఈ హెచ్ హైస్కూల్ వార్షికోత్సవంలో ఘనంగా సర్టిఫికేట్ల ప్రధానం**
**పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచ్ నాని, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ**

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి ):
విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, జాతీయ టీడీపీ కోశాధికారి మరియు హిందూ కళాశాల అనుబంధ సంస్థల చైర్మన్ కొనకళ్ల నారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్ వి ఈ హెచ్ హైస్కూల్ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. విద్యాసంస్థలు కేవలం చదువునే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన స్వయంగా సర్టిఫికేట్లను ప్రదానం చేసి అభినందించారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యా రంగంలో కొనకళ్ల నారాయణ మార్గదర్శకత్వంలో హిందూ కళాశాల అనుబంధ సంస్థలు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాఠశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్య లో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

## అవుట్ పాల్స్, అనాధీన భూముల సమస్య పరిష్కరించండి

అవనిగడ్డ / కోడూరు ప్రజా భూమి ప్రతినిధి
కోడూరు అవుట్ పాల్స్ స్లూయిజ్ సమస్యను పరిష్కరించాలని, అనాధీన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రైతులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కోరారు.గురువారం జిల్లా కలెక్టర్ పాలకాయ తిప్ప పర్యటన ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో కోడూరు అవుట్ పాల్స్ వద్ద రైతులు జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందించారు.స్వచ్ఛందంగా రైతులు చేపట్టిన అవుట్ పాల్స్ మరమ్మత్తు పనులను కలెక్టర్ కి చూపించారు.ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ అవుట్ పాల్స్ సమస్య పరిష్కరించేందుకు నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు



పంపించామని, షరతులు గల పట్టా భూముల సమస్యకు త్వరలో విముక్తి కలుగుతుందని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కంచర్లపల్లి సుధాకర్, ఉల్లి శేషగిరిరావు, మాలింపాటి రాంబాబు, ఉల్లి చిరంజీవి, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, నీటి సంఘ అధ్యక్షులు ఇంజినేని శివాజీ పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొత్తపల్లి ఆసీస్ లాల్



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కమిటీలకు సంబంధించిన జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో కొవ్వూరు నియోజక వర్గం నుండి ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ తనయుడు కొత్తపల్లి ఆశిష్ లాల్ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. కార్యకర్త నుండి మొదలైన ఆశిష్ రాజకీయ ప్రస్థానం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులుగా, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులుగా, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీకి విశేష సేవలు అందించారు. వారి సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం తగిన ప్రాధాన్యత ఇస్తూ పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా సుమచిత స్థానం కల్పించింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత మంత్రి లోకేష్ చేపట్టిన పాదయాత్రలో లోకేష్ వెంట రాష్ట్రమంతా నడుస్తూ తోడుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆశిష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి పదవి మరింత బాధ్యత పెంచిందని పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పార్టీ తగిన గుర్తింపు తప్పకుండా ఇస్తుందని ప్రజల్లోకి పార్టీని మరింత విస్తృతంగా తీసుకువెళ్లేలా తన వంతు కృషి చేస్తానని ఆశిష్ లాల్ తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పచెప్పిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఆశిష్ కు తూర్పుగోదావరి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కొవ్వూరు నియోజకవర్గ యువ నాయకులు ఎస్ రాజీవ్ కృష్ణ, అల్లూరి విక్రమాదిత్య, నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ లు బూరుగుపల్లి వీరరాఘవులు, వేగి చిన్నా మరియు కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యాభివృద్ధికి చుక్కపల్లి ట్రస్ట్ విరాళం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లి గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో చుక్కపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చుక్కపల్లి సుధా బీరువా, మూడు టేబుల్స్, మూడు కుర్చీలు మరియు పబ్లిక్ అడ్రస్ సిస్టంను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 కె. ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు పుప్పాల కోటేశ్వరావు, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ అలవాల శిరీష మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ విరాళం పాఠశాల సౌకర్యాల మెరుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు.

## ఎక్సైజ్ అధికారులు దాడులు – ఊట ధ్వంసం, కేసు నమోదు



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో "నవోదయం 2.0" కార్యక్రమంలో భాగంగా రేగుంట గ్రామంలో అధికారులు దాడులు నిర్వహించి సారాయి తయారీకి ఉపయోగిస్తున్న సుమారు 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఘటనాస్థలం నుండి పారిపోయిన కొమవరపు రవిపై కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ మస్తానయ్య తెలిపిన మేరకు, సారా తయారీ, నిల్వ, విక్రయం, బెల్ట్ షాపుల నిర్వహణపై ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో కఠినచర్యలు కొనసాగుతాయని, అలాగే బెల్లం సరఫరాదారులు, భూమి యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాటు సారా కార్యకలాపాలపై సమాచారం ఉన్న వారు 9440902462 నంబర్‌కు తెలియజేయవచ్చని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## టిడిపి సీనియర్ల జాబితాలో మంత్రి నిమ్మలకు గుర్తింపు

### పోలిట్ బ్యూరోలో చోటుపట్ల తేదేపా శ్రేణుల్లో హర్షం



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ టిడిపి, సీనియర్లు మరియు మేధావి వర్గం కమిటీ అయిన పోలిట్ బ్యూరో లో రాష్ట్ర జలవనర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు మొట్టమొదటిసారిగా చోటుదక్కడంతో మంత్రి నిమ్మలకు రాష్ట్ర టీడీపీ పార్టీలో ప్రత్యేక గుర్తింపు లభించినట్లు అయింది. ప్రస్తుతం సీనియర్లు జ్యోతుల నెహ్రూ, పితాని సత్యనారాయణ, మహమ్మద్ షరీఫ్, కొళ్ళు రవీంద్ర, వర్ల రామయ్య తదితరులు ఉన్నారు. గతంలో కాపు సామాజిక వర్గం నుంచి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మాజీ మంత్రి, ఎర్ర నారాయణ స్వామి పోలిట్ బ్యూరో సభ్యు నిగా ఉండేవారని అంతటి, సీనియర్ మేధావివర్గంలో మళ్లీ కాపు సామాజిక వర్గంలో మంత్రి నిమ్మలకు చోటు దక్కిం దని పలువురు అంటున్నారు. మంత్రి నిమ్మలకు పొలిట్ బ్యూరో సభ్యునిగా కమిటీ లో నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజాసేవే పరమావ ధిగా అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు సేవ చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ నిత్యం పార్టీ కోసం, ప్రజల కోసం చిత్తశుద్ధితో శ్రమిస్తున్న మంత్రి నిమ్మల కష్టానికి గుర్తింపు గానే పోలెట్ బ్యూరో సభ్యునిగా చోటు తగ్గిం దని మరికొందరు పార్టీ శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నారు. మంత్రి నిమ్మలకు పొలిటిబ్యూరో సభ్యునిగాచోటు దక్కడం పట్ల నియోజకవర్గ తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# సీఎం చంద్రబాబునాయుడు పర్యటనతో మారనున్న నిడదవోలు నియోజకవర్గ ముఖచిత్రం

- మంత్రి కందుల దుర్గేష్
- 18న నిడదవోలులో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి దుర్గేష్ పిలుపు
- 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు... మాలకోడు చెరువు అభివృద్ధి పనుల పరిశీలన.. మురుగునీటి శుద్ధి ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారని ప్రకటన



ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీ శనివారం నిడదవోలు పర్యటనతో నిడదవోలు నియోజకవర్గ ముఖచిత్రం మారుతుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా సీఎం పర్యటన వివరాలు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం నిడదవోలులో పాల్గొంటారని వెల్లడించారు. రూ.5.5 కోట్లతో చేపట్టిన మాలకోడు చెరువు అభివృద్ధి పనులను సీఎం పర్యవేక్షిస్తారని, చెరువులో గుర్రపుడెక్కను తొలగించి, దానిని వర్మీ కంపోస్ట్‌గా మార్చే వినూత్న ప్రక్రియను ఆయన పరిశీలిస్తారని పేర్కొన్నారు. పట్టణ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, లైటింగ్, చిన్న పిల్లల ఆట స్థలాల ఏర్పాటు వంటి సుందరీకరణ పనులతో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రధానంగా మాలకోడు చెరువు వద్ద దుర్వాసన సమస్యను పరిష్కరించి, సుందరీకరణ చేయడం ద్వారా అటు వాకర్స్‌కు, ఇటు స్థానికులకు మెరుగైన ఆరోగ్యం, స్వచ్ఛమైన గాలి లభిస్తుందని పేర్కొన్నారు.. వీటన్నింతో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రకు ఒక అర్థం వస్తుందన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలోని అపరిష్కృత సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రధానంగా తాడేపల్లిగూడెం – నిడదవోలును కలిపే మాధవరం–కంసాలిపాలెం బ్రిడ్జి నిర్మాణం, హేవలాక్ బ్రిడ్జిని 'టూ–వే బ్రిడ్జి'గా మార్చడం, నిడదవోలులోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం వంటి అంశాల సాధనకు విజ్ఞప్తి చేస్తానన్నారు. సీఎం పర్యటనతో నిడదవోలు నియోజకవర్గానికి మంచి జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రధానంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు రాబట్టామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పల్లె పండుగ 1.0 ట 2.0 ద్వారా రూ.21 కోట్లు, శాస్కి ద్వారా రూ.28 కోట్లు.. ఇలా సుమారు రూ.50 కోట్లతో గ్రామీణ రహదారులను అందంగా మార్చామన్నారు. నిడదవోలు పట్టణానికి ఇప్పటివరకు రూ.150 కోట్లు ఖర్చు చేయడమే కాకుండా, 'స్పెషల్ గ్రేడ్' హోదా సాధించామని మంత్రి దుర్గేష్ సగర్వంగా ప్రకటించారు.

**సీఎం పర్యటన షెడ్యూల్:** సీఎం చంద్రబాబు నాయుడు హెలిప్యాడ్ వద్ద దిగిన వెంటనే మాలకోడు చెరువు పనులను ప్రారంభిస్తారు. అనంతరం స్థానికులతో కలిసి నడుస్తూ 'ప్రజా వేదిక'కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో ప్రసంగించి, అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. సీఎం చంద్రబాబు పర్యటన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్య నడుస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకునేలా 'కాండిడ్‌వాక్' ప్లాన్ చేశామని తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు అందరి సమస్యలను పరిష్కరిస్తాం కలెక్టర్

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐటీడీఏ పీఓ శుభం నొక్కల్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పోలవరం నిర్వాసితులు వారి సమస్యలని తెలియజేయమని వారు అడగగా కొమ్మాని సునీత మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో మేము సర్వం కోల్పోతున్నామని మాకు తగు న్యాయం చేయాలని మమ్మల్ని తరలించేంతవరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నిర్వాసితులుగా గుర్తించి మేము తరలిపోయే ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌కి తెలియజేయడం జరిగింది అదే విధంగా జడ్ పిటిసి గుజ్జా విజయ ఎంపీపీ పాయం రంగమ్మ పై మాట్లాడిన వారి విధంగా సమస్యలను మాకు తీర్చే విధంగా చూడాలని అలాగే సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ 9 గ్రామాలు మాత్రమే తీసుకున్నారని మిగతా గ్రామాలను కూడా రెడర్ సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని నిర్వాసిత గ్రామాలుగా గుర్తించాలని తెలియజేశారు వీరి సమస్యలను విన్న కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళమని మా పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మేమున్నది మీ సమస్యలను పరిష్కరించడానికి 11 మండలాలు ఒక అసెంబ్లీ పరిధిలో కొత్త జిల్లాకి కలెక్టర్ నన్ను నియమించారు మీ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని వారు తెలియజేశారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికై వారు మాట్లాడకుండా రాజకీయ ద్వారనితో మాట్లాడుతున్నారని అక్కడ ఉన్న వైసీపీ నాయకులు టిడిపి నాయకులకనాయకులు వేడి వాతావరణం రాసుకొని వైసిపి టిడిపి మాటలు యుద్ధం మొదలైంది దానితో పోలీస్ యంత్రాంగం రంగంలో దిగి నియంత్రించడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తా మని ప్రతి ఒక్కరి వద్ద నుండి వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ సిబ్బంది పోలవరం నిర్వాసిత సిబ్బం ది మండల తాసిల్దార్ సిబ్బంది పోలవరం నిర్వాసితులు మండల స్థాయి పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది..

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వినియోగించాలి : జెడి హబీబ్ భాషా



ప్రజాభూమి – ఏలూరు

కలుషిత ఆహారం వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె. హబీబ్ భాషా తెలిపారు. స్థానిక ఐఏడీపీ హాలులో జరిగిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో ముసునూరు, కైకలూరు తదితర మండలాల నుంచి సుమారు 120 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. రైతుల ఉత్పత్తులను rythusampada.in ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. నవధాన్యాల సాగును విస్తరించేందుకు విత్తన కిట్లు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు నేరుగా ప్రకృతి రైతుల వద్ద నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేయాలని, దీంతో ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు రైతులకు మద్దతు లభిస్తుందని సూచించారు.

## సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు



నరసాపురం డీఎస్పీ ఎం. సుధాకర్

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు అని నరసాపురం డీఎస్పీ ఎం. సుధాకర్ హెచ్చరించారు. ఈ నెల 13వ తేదీన నరసాపురం మండలం, సీతారాంపురం సౌత్ గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజీ వద్ద జరిగిన ర్యాలీని ఉద్దేశించి, కొందరు వ్యక్తులు ఇన్స్టాగ్రామ్‌లో అభ్యంతరకరమైన పోస్టులు మరియు వ్యాఖ్యలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. వర్గాల మధ్య వైషమ్యాలు పెంచే విధంగా ఉన్న ఈ చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ, మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో Cr No. 70/2026 U/s 196(1)(a), R/w 3(5) BNSతో పాటు, SC, ST (POA) Act-2015 మరియు IT Act-2000లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ సున్నితమైన అంశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో వాస్తవాలను వక్రీకరిస్తూ, తప్పుడు సమాచారాన్ని, అసత్య వార్తలను కావాలనే ప్రచారం చేస్తున్నట్లు గమనించాము. ఇటువంటి తప్పుడు ప్రచారాలు సమాజంలో అశాంతికి దారి తీసే అవకాశం ఉన్నందున, సోషల్ మీడియా వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాము. ఎవరైనా ఈ ఘటనకు సంబంధించి నిర్ధారణ లేని వార్తలను షేర్ చేసినా, గ్రూపులలో ఫార్వర్డ్ చేసినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెట్టినా, వారిపై ఐటీ చట్టం మరియు కొత్త శిక్షా స్మృతి నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి, సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పోషణ్ పక్వాడతో బాలల ఆరోగ్యంపై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం సగ్గూరు సెక్టార్‌లోని కృష్ణవరం గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లులు, కుటుంబ సభ్యులకు పోషకాహారం, బాలల సంరక్షణపై అవగాహన కల్పించారు. సెక్టార్ సూపర్వైజర్ గుర్రం రాగమయి మాట్లాడుతూ, ఈ నెల 9 నుండి 25 వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. 0––2 సంవత్సరాల చిన్నారులకు సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించి, ఆటలు, కథల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించడం, ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు, ఇంటి ఆహారం ప్రాముఖ్యత వంటి అంశాలపై తల్లులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## స్వీయ నమోదు ప్రక్రియ విజయవంతానికి ప్రజల సహకారం అవసరం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలో జనగణనకు సంబంధించిన స్వీయ నమోదు ప్రక్రియ ఏప్రిల్ 16 నుండి ఈనెల 30 వరకు నిర్వహించబడుతున్నట్లు మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. ప్రతి కుటుంబం తమ వివరాలను పూర్తిగా నమోదు చేసుకోవాలని ప్రసాద్ సూచించారు. జనగణన నమోదు సమగ్రంగా జరిగేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. అవసరమైన వివరాల కోసం గ్రామ సచివాలయాలను సంప్రదించాలని ప్రసాద్ సూచించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుతో నూతన చరిత్రకు శ్రీకారం

- ముక్తకంఠంతో నినదించిన కూటమి నాయకులు
- ఏలూరులో ఉత్సాహంగా నారీ శక్తివందన్ ర్యాలీ




ప్రజాభూమి – ఏలూరు

దశాబ్దాల కల అయినా చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా మద్దతు ప్రకటించాలని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు. మహిళలకు గౌరవప్రదంగా 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం మరి కొన్ని గంటల్లో నెరవేరనుందని, ఆ క్షణాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్లో ఈనెల 16, 17, 18 తేదీల్లో ప్రత్యేక చర్చ జరుగుతున్న నేపథ్యంలో మహిళా బిల్లుకు మద్దతు తెలుపుతూ కూటమి ఆధ్వర్యంలో ఏలూరులో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక విజయ్ విహార్ సెంటర్ నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధ రాజ్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నిషీధ రాజ్ మాట్లా డుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతి ఒక్క రూ మద్దతు తెలపాలన్నారు. కొంతమంది మహిళలను అణగదొక్కాలన్న సంకుచిత మనస్తత్వంతో బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఎవరు ఏ విధంగా అడ్డుకున్నా ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొంది తీరుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రతి రంగంలోనూ మహిళలు ముందంజలో ఉన్నారని చెప్పారు. రాజ్యాంగ పదవుల్లో కూడా వారికి సముచిత స్థానం కల్పించాలన్న లక్ష్యంతో కూటమి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కృత నిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన క్షణాలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని చెప్పారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే సమాజంలో సుఖశాంతులు అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న కూటమి నిర్ణయం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ బిల్లు ఒక చరిత్ర సృష్టిస్తుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగే చర్చకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, బిజెపి నగర కన్వీనర్ గాది రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ మరియు కార్పొరేటర్ నాయుడు సోము శారద, కార్పొరేటర్ తంగిరాల అరుణ, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, బిజెపి నాయకురాలు శరణాల మాలతీ రాణి, నిషిత రాజు, రోహిణి పలువురు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

